## విద్యుత్ దీపాలను ప్రారంభించిన కార్పొరేటర్ సింధూ

**రామచంద్రాపురం, మే 29, ప్రభాతవార్త:** భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఇక్రిశాట్ ఫెన్సింగ్ ఏరియా ఈఎస్ఐ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలను కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ రాత్రి వేళలో వాహన చోదకులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించి ఈఎస్ఐ ఆసుపత్రి నుంచి భెల్ ఎంఎంటిఎస్ వరకు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశామన్నారు. డివిజన్‌లో ఎంతమలోజీ సిబ్బందితో మస్కిటో ఫాగింగ్‌ను ప్రారంభించామన్నారు. దశల వారిగా ప్రతి కాలనీలో ఫాగింగ్ చేయాలని, మురికి వాడల్లో కాలువలు, కుంటలు, నాలాల్లో దోమలు వృద్ధి చెందకుండా నివారణ చర్యలు తీసుకోవాలని బాధ్యులను ఆదేశించామన్నారు. కార్యక్రమంలో విద్యుత్ జిహెచ్ఎంసి డిఈ లక్ష్మి ప్రియ, ఎంతమలోజీ ఏఈ తిరుపతి, సూపర్‌వైజర్ ఇజాజ్, బిఆర్ఎస్ నాయకుడు పాటి సత్యనారాయణ, మైనార్టీ సర్కిల్ సెక్రటరీ గౌస్, నాయకులు జంగయ్య యాదవ్, జైపాల్, జాకీర్, ఆనంద్, వెంకట్‌రెడ్డి, చంద్రమోహన్, రామకృష్ణ, మ్యాక్‌సొసైటీ ప్రధాన కార్యదర్శి నందగోపాల్, డైరెక్టర్ పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త

## నాణ్యమైన విత్తనాలను విక్రయించాలి : ఏవో

**నర్సాపూర్ మే 29, ప్రభాతవార్త:** విత్తనాలు దుకాణదారులు రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని మండల వ్యవసాయ అధికారి దీపిక. ఎస్సై బి లింగం అన్నారు. గురువారం నర్సాపూర్ పట్టనంలోనివిత్తన దుకాణాలతో పాటు మండలంలోని దుకాణాలను విత్తనాల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి దీపిక, ఎస్ ఐ లింగం టాస్క్ ఫోర్స్ టీమ్ గా ఏర్పడి ఈ విత్తన దుకాణాలను సందర్శించి తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా వారు విత్తనాల నాణ్యతను పరిశీలించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తన దుకాణాచారులు కచ్చితంగా లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. మంచిగా ఉన్న నాణ్యత గల విత్తనాలనే విక్రయించాలని సూచించారు. విత్తన డీలర్ లు ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్లు, రిపోర్టులు రోజువారీ అప్డేట్ వ్యవసాయాధికారులకు అంద చేయాలని ఆదేశించారు. ఈ విత్తన విక్రయాల్లో నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ మేరకు ఏదుకాణాల దిరులుమంచి విత్తనాలను సనఫరా చేయాలని వారు సూచించారు.



సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి హైమావతి

## అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల నమోదు పెంచాలి

**జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి హైమావతి**

**అల్లాదుర్గం, మే 29, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల నమోదు పెంచేలా టీచర్లు తమ వంతు కృషి చేయాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి హైమావతి అన్నారు. గురువారం అల్లాదుర్గం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని నీలకంటిపల్లి కేంద్రాన్ని హమావతి తనిఖీ చేశారు. కేంద్రంలో ఫుడ్ నిల్వలు తనిఖీ చేశారు. పిల్లల బరువును, ఎత్తులను పరిశీలించి పోషణ స్థితిని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేశారు. వేసవి కాలం సెలవుకు సంబంధించిన ఫుడ్‌ను టేక్ హోమ్ రేషన్‌ను అందించారు.

**సమీక్ష నిర్వహించిన హైమావతి...**

అల్లాదుర్గంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ సూపర్‌వైజర్‌తో సమీక్ష నిర్వహించారు. సూపర్‌వైజర్లు నిబద్దతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి అంగన్‌వాడి కేంద్రాన్ని ప్రతి మాసం తప్పనిసరిగా సందర్శించాలని సూచించారు. పోషణ లోపంతో ఉన్న పిల్లలను గుర్తించి వారికి పోషకాహారం అందించాలని సూచించారు. అమ్మబాట-అంగన్‌వాడి బాట కార్యక్రమం ద్వారా ప్రతి అంగన్‌వాడి కేంద్రంలో టీచర్లు పిల్లల నమోదును పెంచేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సిడిపిఓ పద్మలత, సూపర్ వైజర్లు నాగమణి, కృష్ణవేణి, శ్రీశైలమ్మ, పుష్పలత,భాగ్యమ్మ, జూనియర్ అసిస్టెంట్ సందీప్, పోషన్ అభియాన్ జిల్లా సమన్వయకర్త వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో రేణుకా మాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ప్రారంభం



విగ్రహ ప్రతిష్టలో పూజలు చేసిన రాధామల్లేష్‌గౌడ్ దంపతులు

**నర్సాపూర్ మే 29, ప్రభాతవార్త:** మండలపరిధిలోని గొల్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీరేణుకా మాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా ఆలయ నిర్మాణ దాత బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్‌దాస్ రాధా మల్లేష్‌గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు మొదటి రోజు ప్రతిష్ఠా మహోత్సవంలో బాగంగా పూజారి వేద పండితులు గౌడిచెర్ల హరిప్రసాద్‌శర్మ బృందంచే వేదమంత్రాల మధ్యన గణపతి పూజ, గురుపూజ, గోపూజ, ప్రతిష్ట సంకల్పం, పుణ్యా వచనం వంటి ప్రత్యేక పూజలతో పాటు మహ కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ట, లక్ష్మీ గణపతి యాగం, జలాధివాసం ప్రదోష పూజ, హారతి, మంత్రపుష్పం వంటి ప్రత్యేక పూజలు ఆలయ నిర్మాణదాత వాల్‌దాస్ రాధా మల్లేష్ గౌడ్ దంపతులుచే నిర్వహించారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపవారి రమేష్‌గౌడ్, మండల అధ్యక్షుడు నీలి నాగేష్, పట్టణ ప్రధానకార్యదర్శి బోర్వెల్ రాంరెడ్డి, ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, నాయకులు మహేందర్, శ్రీనివాస్‌గౌడ్, ఉదయ్‌గౌడ్, అరవింద్‌గౌడ్, గ్రామపెద్దలు గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: ఏసిపి

**సిద్దిపేట రూరల్, మే 29, ప్రభాతవార్త :** వర్షాకాలంలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనాదారులు రోడ్డు, ట్రాఫిక్‌నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని ట్రాఫిక్ ఏసిపి సుమన్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఒకరోడ్డు ప్రమాదం కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుందన్నారు. వర్షంలో అధిక వేగంతో వాహనం నడపొద్దని.. వేగ పరిమితిని ఖచ్చితంగా పాటించాలన్నారు. చెట్లు పడిపోయే అవకాశం ఉన్న చోట వెంటనే పోలీసుకు సమాచారం అందించాలన్నారు. వర్షంలో రోడ్లు జారే అవకాశం ఉంటుందని అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం సరికాదన్నారు. అత్యవసర సమయంలో 100 లేదా 112 లేదా 9154999999 కాల్ చేయాలన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డిఎండిఎస్ఓ

**అల్లాదుర్గం, మే 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గడిపెద్దాపూర్ లో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం డిఎండిఎస్ఓ సురేష్‌రెడ్డి, జిల్లా సివిల్ సప్లై మేనేజర్ జగదీష్‌కుమార్, తహసీల్దార్ మల్లయ్య సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో రైతులు నెల రోజులుగా వరి ధాన్యం పెట్టుకుని తూకం వేయాలని అధికారులకు వేడుకుంటున్నా స్పందించకపోతుండటంతో ఆగ్రహించిన అన్నదాతు రోడ్డుకి ఆందోళన దిగడంతో అధికారులు కొనుగోలుకేంద్రాన్ని సందర్శించారు. గోనెసంచులు ఇవ్వకుండా అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని, నెలరోజులుగా తాముపడుతున్న పాట్లను అధికారుల దృష్టికి రైతులు తీసుకుపోయారు. తూకం వేయాలని కేంద్రం బాధ్యులకు విన్నవిస్తే లారీలు లేవని సాకులు చూపుతూ తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారి రైతులు అధికారుల ముందు గోడును వెళ్లబోసుకున్నారు. కేంద్రానికి తరలించిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు పంపాలని, స్పందించకుంటే మారు రోడ్డెక్కి అందోళన పూనుకోవాల్సి వస్తుందని రైతులు హెచ్చరించగా స్పందించిన జిల్లా అధికారులు రైస్ మిల్లు యజమానులకు ఫోన్ చేసి వెంటనే లారీలు పంపాలని ఆదేశించారు. కేంద్రానికి చేరుకున్న ధాన్యాన్ని తూకం వేస్తామని, తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు పంపుతామని హామి చేయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు.



గడిపెద్దాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సురేష్‌రెడ్డి

# నకిలీ విత్తనాలు సరఫరా జరగకుండా చర్యలు తీసుకోవాలి

**సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి**



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లాలో నకిలీవిత్తనాలు,ఎరువుల సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం వ్యవసాయ, పోలీసు, సంబంధితశాఖ అధికారలతో నిర్వహించిన టాస్క్‌ఫోర్స్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జిల్లాలో రుతుపవనాలు ముందస్తుగా రావడంతో రైతులు పొలాల సాగుపై దృష్టి సారించారని రైతుల దృష్టిని మరల్చి ఎక్కువ దిగుబడి ఆశను చూపుతూ దళారులు, వ్యాపారులు నకిలి విత్తలను రైతులకు అందించే ప్రయత్నం చేస్తారని అలాంటి వారి అటలు కట్టడి చేయడానికి టాస్క్ ఫోర్స్ టీం పకడ్బంధీగా చర్యలు తీసుకోవాలన్నారు. టాస్క్‌ఫోర్సు మండల కమిటీలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంతో పాటు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. మండల స్థాయిలో డీలర్లతో సమావేశాలు నిర్వహించాలన్నారు. లైసెన్స్ డీలర్ల వద్ద విత్తనాలు,ఎరువులను కొనుగోలు చేసేలా రైతువేదికలలో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోకి బయట నుంచి విత్తనాలు ఎరువులురాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు జిల్లా కలెక్టర్లు, గరిమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి రాధికన, ఎడిఎలు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**కిసాన్ మేళకు ఏర్పాట్లు చేయాలి...**

జిల్లాలో జూన్ 4 నుంచి 6 వరకు మూడు రోజుల పాటు హుస్నాబాద్‌లో జరగనున్న కిసాన్ మేళ కార్యక్రమానికి అధికారులు పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో కిసాన్ మేళ సమావేశ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హుస్నాబాద్ మార్కెట్ కమిటీలో నిర్వహించనున్న కిసాన్ మేళలో దాదాపు 130 స్టాల్స్ ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులను బృందాలుగా నియమించడం జరిగిందన్నారు. కిసాన్ మేళాలో నూతన వ్యవసాయ పద్దతులు, సాంకేతిక పరిజ్ఞానంపై జిల్లాలోని అన్ని మండలాల రైతులకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమానికి వచ్చేలా చూడాలన్నారు. కిసాన్ మేళకు వచ్చే భోజనం, తాగునీటి ఇతర ఏర్పాట్లు చేయాలన్నారు.

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు

- మరో వారం రోజుల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తి
- గతం కంటే వేగంగా రైతులకు చెల్లింపులు
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



బూరుగుపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

**హవేలీఘనపూర్, మే 29, ప్రభాతవార్త:**

రబి సీజన్‌కు ధాన్యం సేకరణ రికార్డు స్థాయిలో కొనుగోలు జరుగుతుందని గత సీజన్‌లో ఈ రోజుతో పోలిస్తే ఈ రబీ సీజన్లో 25,000 మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొనుగోలు చేసి వేగంగా రైతుల ఎకౌంట్లో డబ్బులు జమ చేసేలా చర్యలు తీసుకున్నట్లు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. గురువారం హవేలీఘనపూర్ మండలం బూరుగుపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తహసీల్దార్ సింధురేణుకతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి సీజన్ వద్ద సేకరణ కోసం మొత్తం 496 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు, గతంలోకంటే కొనుగోలు సమర్థవంతంగా నిర్వహించి రైతులకు వేగంగా చెల్లింపులు జరిగాయన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల తుది దశలో ఉన్నాయని మరో వారంరోజుల్లో జిల్లాలో అన్నీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసి మిల్లులకు తరలించటం జరుగుతుందని తెలిపారు. బూర్గుపల్లి కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ తుదిదశలో ఉన్నందున త్వరగా కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు పూర్తిచేసి మిల్లుకు తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు. గత రబీ 2023-24 సీజన్లో ఈరోజు వరకు 2,60,381.440 మెట్రక్ టన్నుల ధాన్యం కొనుగోలుచేసి 448.18 కోట్లు చెల్లింపులు జరిగాయని 61,108 మంది రైతులకు ప్రయోజనం చేకూరిందని తెలిపారు. 2024-2025 సంవత్సరం రబీ సీజన్లో 29వ తేదీ నాటికి జిల్లాలో 2,85, 446.960 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి 579.96. కోట్ల రూపాయలు రైతులకు చెల్లింపులు జరిగాయన్నారు. 68,588 మంది రైతులకు లబ్ధి చేకూరింది చెప్పారు. గత సీజన్‌తో పోలిస్తే ఈ రబీ సీజన్లో 25,000 మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొనుగోలు చేశామని తెలిపారు. చివరి గింజ వరకు దాన్యం సేకరిస్తామని స్పష్టంచేశారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని సూచించారు. తడిసిన ధాన్యం సైతం సేకరిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హవేలీఘన్పూర్ తహసీల్దార్ సింధు రేణుక సంబంధిత కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు సూచనలు ఇస్తున్న ఉపాధ్యాయులు

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**టేక్మాల్, మే 29 ప్రభాతవార్త:** మండలపరిధిలోని కుసంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా శాఖ అధికారుల ఆదేశాల మేరకు 10వ తరగతి పాసైన విద్యార్థులకు గురువారం కెరీర్ గైడెన్స్ అండ్ కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అశోక్ మాట్లా డుతూ 10వ తరగతి చదివిన విద్యార్థులు తదుపరి విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని, చదువు మధ్యలో ఆపివేయకుడదని, ఆసక్తి ఉన్న కోర్సు లను ఎంచుకొని బాగా చదివి, ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. కార్యక్రమంలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు మురళి, విద్యా,ఉపాధి అవకాశాలు ఎంచుకోవడంలో విద్యార్థులు తల్లిదండ్రుల పాత్రను గురించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.10వ తరగతి పూర్తిచేసిన విద్యార్థులకు టీసి, బోనాఫైడ్ సర్టిఫికెట్స్ అందజేశారు. అనంతరం బడిబాట కరపత్రాన్ని విద్యార్థులు, తల్లిదండ్రుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, మురళి, సుభాష్, సిఆర్పి మొగులయ్య, విద్యార్థులు గ్రామస్తులున్నారు.

# 'ఆర్‌వైసి'కి భారీగా దరఖాస్తులు

◆ జిల్లాలో 13968 యూనిట్లకుగానూ 59683 మంది దరఖాస్తులు ◆ ఎంపికకు తలలు పట్టుకుంటున్న అధికారులు



**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

నిరుద్యోగ యువతి, యువకులకు ఆర్థిక సహాయం(లోన్) అందించి ఉపాధి కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకానికి జిల్లాలో పెద్దఎత్తున్న దరఖాస్తులు వచ్చాయి. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లబ్దిదారులకు ఎంపిక పత్రాలను అందజేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో సంబంధిత శాఖ అధికారులు లబ్దిదారుల ఎంపికలో నిమగ్నమయ్యారు. జిల్లాలోని 26 మండలాలు, నాలుగు మున్సి పాలిటీలకుగానూ ప్రభుత్వం 13968 యూనిట్లను కేటాయించగా 59683 మంది నిరుద్యోగ యువతి, యువకులు దరఖాస్తు చేసుకున్నారు. యూనిట్లు తక్కువగా ఉండడం దరఖాస్తులు భారీగా రావడంతో లబ్దిదారులను ఎంపిక చేయడంలో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. నిరుద్యోగ యువతి, యువకులకు రూ. 50 వేల నుంచి రూ.4 లక్షల వరకు సబ్సీడిపై ప్రభుత్వం ఉపాధి కోసం ఆర్థిక సహాయం అందిస్తుంది. చాలా మంది దరఖాస్తు దారులు రూ. 50 వేలకు, రూ. లక్షకు దరఖాస్తు చేయకుండా ఎకంగా రూ.4 లక్షల ఆర్థిక సహాయానికి భారీగా దరఖాస్తులు చేసుకోవడంతో ఇటు సంబంధిత శాఖ అధికారులు అటు బ్యాంకు అధికారులకు లబ్దిదారులను ఎంపిక చేయడం పెద్దతలనొప్పిగా మారిందని చెప్పక తప్పదు. జిల్లాలోని సిద్దిపేట అర్బన్ మండలంలో 1509 యూనిట్లకు గానూ అత్యధికంగా 6362 మంది దరఖాస్తులు చేసుకున్నారు. కుకునూర్‌పల్లి మండల పరిధిలో 219 యూనిట్లకుగానూ అతితక్కువగా 755 మంది దరఖాస్తులు చేసుకున్నారు. జిల్లాలో 26 మండలాలు, 4 మున్సి పాలిటీలో ఎస్సీలకు 5020 యూనిట్లు కేటాయించగా 14824 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఎస్టీలకు 722 యూనిట్లకు గానూ 2165, బిసిలకు 5953 యూనిట్లకుగానూ 36324 మంది, ఈబిసిలకు 1628 యూనిట్లు కేటాయించగా 22 52 మంది దరఖాస్తులు చేసుకున్నారు.ముస్లింలకు 570 యూనిట్లు కేటాయించగా 4047, క్రిస్టియన్లకు 75 యూనిట్లు కేటాయించగా 71 మంది మాత్రమే దరఖాస్తులు చేసుకున్నారు. బిసిలు 363 24 మంది అత్యధికంగా దరఖాస్తులు చేసుకున్నారు.

**పైరవీలు మొదలు పెట్టిన దరఖాస్తుదారులు**

రాజీవ్ యువ వికాసం పథకం కింద ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని పొందడానికి కొంత మంది దరఖాస్తులు దారులు పైరవీలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఎలాగైనా రాజీవ్ యువ వికాసం పథకం కింద ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని పొందడానికి అధికార పార్టీకి చెందిన రాజకీయ నాయకులు, అధికారుల చుట్టూ చక్కర్లు కొడుతున్నట్లు తెలుస్తుంది.



రోడ్డు మూసేయద్దంటూ ఆందోళన చేస్తున్న రైతులు

## సర్వీస్ రోడ్డు మూసివేతపై ఆందోళన

**రామాయంపేట, మే 29, ప్రభాతవార్త :** పట్టణంలోని ఆధ్యా హోటల్ వద్ద సర్వీస్ రోడ్డు మూసివేయొద్దని గొల్లిపర్తి గ్రామ ప్రజలు, రామాయంపేట పట్టణానికి చెందిన పలువురు రైతులు గురువారం 44వ జాతీయ రహదారి పై జంక్షన్ వద్ద నిరసన తెలిపారు. సర్వీస్ రోడ్డు మూసివేత వల్ల తమ వ్యవసాయ భూములకు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నామని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.దీనిపై అధికారులతో వాగ్వాదానికి దిగి, పనులను నిలిపివేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజు మాట్లాడుతూ అద్య హోటల్ వద్ద బ్రిడ్జి నిర్మించే వరకు సర్వీస్ రోడ్డును మూసివేయవద్దని డిమాండ్ చేశారు. నాలుగు సంవత్సరాలుగా నిధుల కోసం విన్నవించుకుంటున్నా ప్రయోజనం లేదని ఆరోపించారు. సర్వీస్ రోడ్డు మూసివేతకారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీనికి నిధులు కేటాయించి వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు.

**మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించాలని ఆర్డీఓకు వినతి**

జాతీయ రహదారి 365దీ రామాయంపేట బైపాస్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులు తమకు మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని గురువారం ఆర్డీఓ రమాదేవిని కలిసి వినతి పత్రం సమర్పించారు. బైపాస్‌రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో, తమ భూములకు సరైన నష్టపరిహారం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా భూనిర్వాసితులు మాట్లాడుతూ, ప్రభుత్వం తమ భూములను సేకరిస్తున్నప్పుడు, ప్రస్తుత మార్కెట్ విలువను పరిగణనలోకి తీసుకోవడం లేదని ఆరోపించారు. గతంలో నిర్ణయించిన ధరల ప్రకారం పరిహారం చెల్లిస్తుండటం వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని తెలిపారు. తమ భూములను కోల్పోవడం వల్ల జీవనోపాధి దెబ్బతింటుందని, ఈ ప్రాంతంలో భూముల ధరలు గణనీయంగా పెరిగాయని, కాబట్టి మార్కెట్ ధరలకు అనుగుణంగా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యను ఆర్డీఓ రమాదేవి సానుకూలంగా పరిశీలించి, న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## అర్హులైనవారికి ఇళ్లు మంజూరు చేయాలి

**సిపిఎం నాయకులు**

**కొండపాక, మే 29, ప్రభాతవార్త :** ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారంటీలను అమలుచేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. గురువారం వెలికట్ట క్రాస్‌రోడ్డులో జిల్లా కమిటీ సభులు చొప్పరి రవి కుమార్, అమ్ముల బాల్‌నర్సయ్యతో కలిసి అయన విలేకరులతో మాట్లాడారు. రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన వారిని గుర్తించకుండా రాజకీయ పరపతి ఉన్న వారికి మాత్రమే ఇస్తున్నారని ఆరోపించారు. ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగార్చటానికి ప్రయత్నిస్తుందని ఈ విధానాన్ని తిప్పికొట్టలని, ఉపాధి కూలిలకు 200 రోజులు పని కపల్పించి రూ॥ 600 చెల్లించాలని డిమాండ్ చేశారు. నిరుపేదలకు కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని ప్రభుత్వం పదేపదే చెపుతుంది కాని పాతకార్డులోని పేర్లను చేర్పులు, మార్పులు మాత్రమే చేస్తుందన్నారు. కొత్త పేర్లను చేర్చడం, కార్డులో ఉన్నపేర్లను తొలగించడం తప్ప కొత్త కార్డులు ఇవ్వడంలేదన్నారు. అక్రమణకుగురైన ప్రభుత్వ స్థలాలను, దేవాలయాల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అర్హులైన పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలన్నారు. ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చకపోతే ప్రజల పక్షాన నిలిచి పోరాటాలు చేపటతామని ప్రభుత్వాని అయన హెచ్చరించారు. రాజకీయలతో సంబందంలేకుండా అర్హులైన పేదలందరికి ఇండ్లు మంజూరి చేయాలన్నారు. కార్యక్రమంలో కనకచారి, కొమురవెల్లి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

## ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

**రామాయంపేట, మే 29, ప్రభాతవార్త :** ఇంట్లో ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రామాయంపేట మండలం దామరచెరువు గ్రామంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం... గంగిరెడ్డి గణేష్(24) హైదరాబాద్‌లో పని నిమిత్తం నివాసం ఉంటూ వారం రోజుల క్రితం దామరచెరువు గ్రామానికి వచ్చాడు. గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## ట్రాక్టర్ రోటవేటర్ పైనుంచి వెళ్లడంతో బాలుడి మృతి

**సిద్దిపేట రూరల్(మిరుదొడ్డి), మే 29, ప్రభాతవార్త :** మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలో ట్రాక్టర్ రోటవేటర్ బాలునిపై వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. పోలీసులు, గ్రామస్తులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అదే గ్రామానికి చెందిన బీడ కనకయ్య లావణ్య దంపతుల కుమారుడు నికాస్(8) తల్లిదండ్రులతో కలిసి పొలం వద్దకు వెళ్లినట్లు తెలిపారు. ఈ క్రమంలో సొంత భూమిలో తండ్రి కనకయ్య కుమారుడు నికాస్‌ను ట్రాక్టర్‌పై కూర్చోపెట్టుకొని ట్రాక్టర్ రోటవేటర్ దున్నుతున్నట్లు తెలిపారు. దీంతో పక్కన కూర్చున బాలుడు అదుపు తప్పి కిందపడడంతో బాలుడిపై ట్రాక్టర్ రోటవేటర్ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. సంఘటన తల్లిదండ్రుల రోదనలతో గ్రామస్తులను కంతతడిపెట్టించాయి. ఈ మేరకు మిరుదొడ్డి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఇద్దరు వ్యక్తులను రిమాండ్‌కు తరలింపు

**నంగునూర్, మే 29, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఒక గ్రామంలో వివాహిత తల్లిగారింటి వద్ద ఉండగా పాలమాకుల గ్రామానికి చెందిన రేషన్ డీలర్ సంపంగి మహేష్ అనుచితంగా ప్రవర్తించడంతో పాటు అతడికి సహకరించిన మరో వ్యక్తిని గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ ఎండి.ఆసిఫ్, ట్రైనీ ఎస్ఐ సౌజన్య తెలిపారు. వారు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.సంపంగి మహేష్ పల్లెపు సంపత్‌ను బయట కాపలా ఉంచి మహిళా ఇంట్లోకి రాత్రి చొరబడగానే సదరు మహిళా అరువగా అమె తల్లిదండ్రులు, చుట్టుపక్కలవారు లేవగా మహేష్, సంతప్‌లు బైక్‌పై పారిపోయినట్లు తెలిపారు. ఇద్దరు వ్యక్తులు పాలమాకుల బస్‌స్టాండ్ వద్ద ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించి బైక్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## మృతుడు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**కేశంపేట మే 29 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని పుట్టవానిగూడ గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ సిబ్బందిగా వాటర్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న క్యాసం పాండు యాదవ్ బుధవారం మృతి చెందాడు, మృతుడు పాండు గ్రామానికి చేసిన సేవలను గుర్తించి మృతుని కుటుంబ సభ్యులకు తమ వంతు సహాయం చేయాలన్న సహృదయంతో గురువారం కేశంపేట తాజా మాజీ జడ్పిటిసి విశాలా పవన్ రెడ్డి గమనించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భాస్కర్ నాయక్ ద్వారా 5000 వేల రూపాయలు అందజేశారు, వారితోపాటు గ్రామానికి చెందిన జరుపుల రాజు నాయక్ 5000 వేలు, మాజీ సర్పంచ్ జగన్ నాయక్ 4000 వేల రూపాయలను మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీను నాయక్, శ్రీశైలం, నారాయణ, భాస్కర్, రెడ్యానాయక్, రామచంద్రి, వెంకటయ్య పాల్గొన్నారు.

## అక్క మీకు జోహార్



**కేశంపేట మే 29 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని వేముల నర్వ గ్రామానికి చెందిన విజయలక్ష్మి అలియాస్ భూమిక గత వారం రోజుల క్రితం చతిస్గడ్ లో జరిగిన ఎన్కౌంటర్లో మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. ఆమె మృతికి సంతాపంగా గురువారం వేముల నర్వ గ్రామంలో భూమిక స్వగృహంలో కుటుంబ సభ్యులు విజయలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్క జోహార్ అంటూ శోక సముద్రంలో, పుట్టెడు దుఃఖంతో,తీరని బాధతో కన్నీరు మున్నేరుగా విలపించా రు. ఇందులో పాల్గొన్న బంధువులు బిఆర్ఎస్ నాయకుడు కాణం ప్రేమ్ కుమార్ గౌడ్, నరేందర్ గౌడ్, నర్సింలు గౌడ్, వన్నాడ శివగౌడ్, సాయి కిరణ్ గౌడ్, కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**యాచారం, మే 29, ప్రభాతవార్త :**
యాచారం మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో 199697 ఏడవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ఉపాధ్యాయులు హనుమంత్ రెడ్డి ఈడుకుల యాదయ్య, టీచర్ కమలమ్మ హాజరవడం జరిగింది పూర్వ విద్యార్థులు వారి యొక్క గత అనుభవాలు చిన్నప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని సంతోషానికి అవధుల్లెని ఆనందాన్ని పంచుకున్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు సిద్దాపురం శ్రీకాంత్, ఎండి షబ్బీర్ ఎల్ ఆనంద్ కొమ్ము ప్రకాష్ రావు అమృత, స్వరూప, రాణి, నరసింహ, సికిందర్, సంధ్యారాణి సుధారాణి, హైమావతి, స్వప్న రమణమ్మ, సుజాత, బాలమణి నవజ్యోతి, మల్లేష్, శ్రీరాములు, శేఖర్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణలో సైతం టిడిపి బలోపేతానికి కృషి చేస్తున్నాం

-హైదరాబాద్ సిటీ తెలుగుదేశం జనరల్ సెక్రటరీ నల్లెల్ల కిషోర్

**ముషీరాబాద్, మే 29, ప్రభాతవార్త:** తెలంగాణలో సైతం టీడీపీ బలోపేతానికి కృషి చేస్తున్నామని ఆ పార్టీ హైదరాబాద్ నగర ప్రధాన కార్యదర్శి నల్లెల్ల కిషోర్ తెలిపారు. కడపలో జరిగిన తెలుగుదేశం మహానాడులో ఆంధ్రప్రదేశ్ మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను ఆయన తెలంగాణ తెలుగుదేశం నాయకులతో కలసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణలో పార్టీ పరిస్థితిపై వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తెలంగాణ నేతలు కిరణ్‌కుమార్, ప్రదీప్‌గౌడ్, శ్యాంకుమార్, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### రైతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది : శ్రీనివాస్

**మెహదీపట్నం, మే 29, ప్రభాతవార్త :**
రైతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 14 రకాల పంటలకు కనీస మద్దతు ధర గణనీయంగా పెంచడంతోపాటు పెద్ద ఎత్తున నిధులను కేటాయించడాన్ని హర్షిస్తూ గురువారం తెలంగాణ రైతుల పక్షాన గుడిమల్కాపూర్ హోల్సేల్ కూరగాయల మార్కెట్ లో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవర శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ జై జవాన్ జై కిసాన్ అనే నినాదంతో ముందుకు వెళ్తుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కేంద్ర ప్రభుత్వం నేడు 14 రకాల పంటలకు కనీస మద్దతు ధర గణనీయంగా పెంచడంతోపాటు పెద్ద ఎత్తున నిధులను కేటాయించడం హర్షించదగ్గ విషయం అన్నారు. గత ప్రభుత్వాలు రైతుల ప్రయోజనాలను పట్టించుకోకపోవడమే కాక పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వలేని పరిస్థితి ఉండేదన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం రైతు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని అనేక చట్టాలను తీసుకువస్తుండడంతో ప్రతిపక్ష పార్టీలు రాజకీయాలు చేస్తూ రాజకీయ పబ్బం కడుపుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

### వినియోగదారులకు భద్రత కల్పించడమే లక్ష్యం

**అత్తాపూర్ మే29,ప్రభాతవార్త :** సేవల సరఫరా సంస్థల్లో ఒకటైన బోష్ లిమిటెడ్ తాజాగా వృత్తి నిపుణులు, మేస్త్రీలు, ఇళ్ల వినియోగదారుల కోసం సరికొత్త చేతి పరికరాలను విడుదల చేసింది. వీటిలో ఎర్గోనామిక్ గ్రీన్ రేంజ్, ప్రొఫెషనల్ బ్లూ రేంజ్, వెయ్యి వోల్టుల వరకు విద్యుత్ భద్రత కోసం రూపొందించిన ప్రత్యేక వీడీఈ ప్రామాణిక సాధనాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ నిషాంత్ సిన్హా మాట్లాడుతూ...వృత్తి నిపుణులు, మేస్త్రీలు, అందరికీ అసాధారణ పనితీరు, మన్నిక, భద్రతతో కూడిన పరికరాలు అందించేందుకు బాష్ సంస్థ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**చిక్కడపల్లి, మే 29 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యర్తలు, నాయకులపైన ఉందని సీనియర్ కాంగ్రెస్ నేతలు వెల్లడించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతితో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు గుర్రం చంద్రకళ, శంకర్ లను ఆ పార్టీ నేతలు సన్మానించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో నేతలు కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలని కాంగ్రెస్ నేతలు అన్నారు.

## గుడిమల్కాపూర్ మార్కెట్‌లో సిసి కెమెరాల ఏర్పాటు

**మెహదీపట్నం, మే 29, ప్రభాతవార్త :**
గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ పేర్కొన్నారు. మార్కెట్ లో తీసుకుంటున్న భద్రత చర్యలు భాగంగా గురువారం మార్కెట్ ప్రాంగణంలో 17 లక్షల 50వేల నిధులతో హోల్సేల్ కూరగాయల మార్కెట్, పూల మార్కెట్ రిటైల్ మార్కెట్ లలో మొత్తం 92 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కెమెరాల ప్రారంభోత్సవానికి కుల్సుంపుర ఏసిపి మహమ్మద్ మునావర్, ట్రాఫిక్ ఏసిపి ధనలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం తలారి మల్లేష్ మాట్లాడుతూ... గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం నూతన పాలకమండలి అన్ని విధాలుగా చర్యలు తీసుకోవడంతోపాటు, రైతులు, వ్యాపారుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. మార్కెట్ కి వచ్చే రైతులు వ్యాపారులు, వినియోగదారుల భద్రతను దృష్టిలో పెట్టుకొని మార్కెట్ పరిసరాలలో సీసీ కెమెరాలు అమర్చడం జరిగిందన్నారు. కుల్సుంపుర ఏసిపి మహమ్మద్ మునావర్, ట్రాఫిక్ ఏసిపి ధనలక్ష్మి లు మాట్లాడుతూ.. సీసీ కెమెరాల ఏర్పాటుతో మార్కెట్లో అక్రమాలు, దొంగతనాలను అరికట్టవచ్చు అన్నారు. ప్రతిచోట సిసి కెమెరాలు చాలా అవసరమన్నారు. గుడిమల్కాపూర్ మార్కెట్ కు నిత్యం వేలాదిమంది వస్తుంటారని, ఇక్కడ ఆర్థిక లావాదేవీలు జరుగుతుండడంతో సీసీ కెమెరాలు తప్పక ఉండాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, డైరెక్టర్ రావు గారి వెంకట్ రెడ్డి, మార్కెట్ కార్యదర్శి ఎల్. శ్రీనివాస్, గుడిమల్కాపూర్ ఇన్ స్పెక్టర్ బైరి రాజు, ట్రాఫిక్ సిఐ అంజయ్య మార్కెట్ అధికారులు సిబ్బంది, రైతులు వ్యాపారులు ఉన్నారు



గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్లో సీసీ కెమెరాలు ప్రారంభిస్తున్న ఏసిపి మహమ్మద్ మునావర్, చైర్మన్ తలారి మల్లేష్.

## సందేశాత్మకం ఎడారిలో వానచినుకు నాటకం : కె.వి.రమణాచారి

**రవీంద్రభారతి, మే 29 ప్రభాతవార్త :**
తమను కంటికి రెప్పలా పెంచి పెద్దజేసి సముచిన జీవితాన్నిచ్చిన కన్న తల్లిదండ్రులపట్ల వృద్ధాప్యంలో ప్రేమానురాగాలు మర్చి వృద్ధాశ్రమంలో వదిలేయడమే కాకుండా మంచి మనస్సు, దయార్ధ హృదయంతో వారిని తల్లిదండ్రులుగా దత్తత తీసుకోవాలని ముందుకొచ్చిన మానవత్వం మూర్తీభవించిన వ్యక్తివద్ద వారిని లక్షల్లో బేరంపెట్టడం, అందుకు ఆగ్రహించిన తల్లిదండ్రులు తీసుకున్న నిర్ణయమే ఈ స్ఫూర్తిదాయక సందేశాత్మక నాటకమని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి, రసరంజని అధ్యక్షుడు డా. కె.వి.రమణాచారి అన్నారు. ప్రతీనెలా నాటకం-ప్రేక్షకుడికి వినోదం... నటుడికి ఆనందం-అదే మాబాట మాటనే నినాదంతో నాటక ప్రదర్శనలు నిర్వహిస్తున్న ప్రముఖ సాంస్కృతిక రసరంజని హైదరాబాద్ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో గురువారం రాత్రి సాయి కార్తీకేయ క్రియేషన్స్ కాకినాడ వారి సమర్పణలో నాటకం ఇతివృత్తం .. సురేష్ తన తల్లిదండ్రులు శారదమ్మ, సుందరయ్యలను వృద్ధాశ్రమంలో వదిలేశాడు.. అమెరికా నుండి వచ్చిన మనోజ్ వారిని తన తల్లిదండ్రులుగా దత్త తీసుకోవాలని అనుకుంటే సురేష్ వారిని పాతిక లక్షలకు బేరం పెట్టాడు. ఈ పరిణామానికి ఆగ్రహించిన సురేష్ తల్లిదండ్రులు తీసుకున్న నిర్ణమయే శరదా ప్రసన్న రచన; సిహెచ్. మహేష్ దర్శకత్వంలో రూపొందిన ఎడారిలో వానచినుకు నాటకం. ముఖ్యపాత్రల్లో రఘు, గణేష్, ఎం. సత్తిబాబు, సత్యనారాయణ, ఎన్. అప్పారావు, ఎ. సుబ్బారావు, డి. రాధాకృష్ణ, జ్యోతిరాణి, దుర్గాప్రసాద్‌లు అద్భుతంగా నటించి విచ్చేసి అశేష ప్రేక్షకుల ప్రశంసలందుకున్నారు.



ఎడారిలో వానచినుకు నాటకంలో దృశ్యం

## మంత్రి వర్గవిస్తరణలో లంబాడీలకు అవకాశం కల్పించాలి

**-లేకుంటే 8న గాజులు, చీరలతో గాంధీభవన్ ముందు నిరసన**
**-లంబాడీ హక్కుల పోరాట సమితి, గిరిజన విద్యార్థి సంఘం**

**హైదరాబాద్,మే 29,ప్రభాతవార్త:**
త్వరలో జరిగే మంత్రి వర్గ విస్తరణలో లంబాడి సామాజిక వర్గానికి చోటు కలిపించాలని లంబాడీ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గణేశ్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం కార్యనిర్వాహక అద్యక్షులు వెంకట్ బంజారా డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లోలంబాడి హక్కుల పోరాట సమితి మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఫన్నిబాయి అధ్యక్షతన జరిగిన సమావేశానికి వారు మఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 8న వేలాది మంది లంబాడీ మహిళలతో చీరలు, గాజులతో గాంధీభవన్ ముందు నిరసన ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు. ఈసందర్భంగా నిరసన ప్రదర్శనకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. లంబాడీలకు మంత్రిపదవి ఇవ్వనిపక్షంలో సిఎం రేవంత్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 3లక్షల ఆదివాసీల్లో మంత్రి సీతక్కకు మంత్రి పదవి ఇచ్చారు కానీ, 30 లక్షల జనాభా ఉన్న లంబాడీలను విస్మరిస్తే బిఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని హెచ్చరించారు. కావున కాంగ్రెస్ అధిష్టానం స్పందించి లంబాడీలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సమితి మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి అనితబాయి, ఉపాధ్యక్షురాలు దేవిబాయి, కార్యదర్శి అచ్చిబాయి, వసంత బాయి తదితరులు పాల్గొన్నారు.




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న వెంకట్ బంజారా, గణేష్‌నాయక్, ఫన్నిబాయి తదితరులు

## రానున్న వర్షాకాలంలో శాఖలతో సమన్వయం చేసుకోవాలి

- టిజిఐసిసిసి సమావేశంలో డైరెక్టర్ విబి.కమలాసన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న టీజీఐసీసీసీ డైరెక్టర్ వీబీ.కమలాసన్‌రెడ్డి, తదితర అధికారబృందం

**హైదరాబాద్, మే29, ప్రభాతవార్త:** రానున్న వర్షాకాలంలో ఆయా శాఖలతో సమన్వయం చేసుకొని ఇబ్బందులు తలెతకుండా అప్రమత్తంగా ఉండాలని టీజీఐసీసీసీ డైరెక్టర్ వీబీ. కమలాసన్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన అధ్యక్షతన భారత వాతావరణశాఖ అధికారులతో సమావేశమై చర్చించారు. అత్యవసర పరిస్థితుల్లో చర్యలు, వాతావరణ మార్పులు, రాడార్, ఉపగ్రహచిత్రాల సమాచారాలను వాతావరణ శాఖ డైరెక్టర్ డా.నాగరత్న తెలిపారు. అదేవిధంగా ఇంటగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టం, ఆటోమేటిక్ నెంబర్ప్లేట్ రికగ్నైజేషన్, పబ్లిక్ అడ్రసింగ్, వేరియబుల్ మెస్సేజ్ డిస్‌ప్లే బోర్డుల వ్యవస్థలపై వాతవరణ సమాచారం అందించడంపై చర్చించారు. ఈ ఏడాది రుతుపవనాలు, చలి, వేడి గాల్పులపై తెలిపారు.

### అసదుద్దీన్ ఓవైసీ చిత్రపటానికి క్షీరాభిషేకం




మదీనా వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంఐఎం అధ్యక్షులు,ఎంపి అసదుద్దీన్ ఓవైసీ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

**చార్మినార్,మే 29 ప్రభాతవార్త :** ఉగ్రవాదానికి వెన్నుదన్నుగా నిలుస్తున్న పాకిస్తాన్ తీరును అంతర్జాతీయ వేదికలపై ప్రపంచ దేశాలకు భారత దేశం తరుపున తెలియజేస్తున్నందుకు ఎఐఎంఐఎం అధ్యక్షులు, హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసీ చిత్ర పటానికి పాతబస్తీ మహ్మద్ క్యాప్ మార్ట్ వద్ద గురువారం క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ, కార్పొరేటర్ సోహెల్ ఖాద్రి, మహ్మద్ క్యాప్ మార్ట్ ఎండి మహ్మద్ ఇలియాస్ బుఖారీతో పాటు ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా అసదుద్దీన్ ఓవైసీకి భారత రత్న అవార్డు ఇవ్వాలని పాతబస్తీ ప్రజలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

### ఆయుర్వేద సేవలను సద్వినియోగం చేసుకోండి



**యాచారం, మే 29, ప్రభాతవార్త :**
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం ఆయుర్వేద కేంద్రాలను బలోపేతం చేస్తూ సేవలందించనున్నారని ఆయుర్వేద డాక్టర్ ఇందిరా తెలిపారు. గురువారం నాజ్దిక్ సింగారం ఆయుర్వేద ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నంది వనపర్తి గ్రామంలో వైద్య శిబిరాన్ని డాక్టర్ ఇందిరా ఏర్పాటు చేశారు. ఆధునిక యుగంలో పాశ్చాత్య దేశాల మందుల వలన అనారోగ్యానికి (సైడ్ ఎఫెక్ట్స్) గురైతరాన్నారు. భారత దేశం దశాబ్ద కాలాల నుండి వస్తున్న ఆయుర్వేదని మరింత బలోపేతం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తా ఆరోగ్యంతో పాటు యోగ శిక్షణ ఏర్పాటు చేయడం కోసం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయుర్వేద చికిత్సలో భాగంగా మోకాళ్ల నొప్పులు, జీర్ణకోశ సంబంధ వ్యాధులు, స్త్రీల సంబంధ వ్యాధులు, శ్వాసకోశ వ్యాధులకు ,చర్మ రోగాలకు బలహీనతకు మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జూన్ లో జరగబోయే యోగా దినోత్సవాలను పురస్కరించుకొని నెలరోజులు ముందుగా నిర్వహించబోతున్న యోగా కార్యక్రమాలకు ప్రజలందరూ ముందుకు వచ్చి విజయవంతం చేయాలని భాగస్వాములు కావాలని కోరారు. ముఖ్యంగా గ్రామాలలోని యువజన సంఘాలన్నీ ముందుకు రావాలన్నారు. యోగాతో శారీరక మానసిక ప్రశాంతత తో పాటు నూతన ఉత్సాహం పెంపొందుతుందన్నారు. ఆయుర్వేదంతో చరిత్రలో ఎక్కడ కూడా సైడ్ ఎఫెక్ట్స్ వచ్చిన దాఖలలు లేవని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అటెండర్ దార రాములు ,ఆశ వర్కర్లు సైదమ్మ ,సువర్ణ ,గ్రామస్తులు నేరే భాష , గడల మల్లయ్య, రామిరెడ్డి , ఇరుపాకు రంగారెడ్డి, కాలె యాదయ్య, సుజాత ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం : ఏఈ ఈశ్వర్

**కేశంపేట మే 29 ప్రభాతవార్త :** నేడు శుక్రవారం కేశంపేట మండల పరిధిలోని అల్వాల గ్రామంలో గల 132/3 కెవి సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు చేయుచున్న కారణంగా ఏ క్లాస్ ఖాన్ పేట, అల్వాల, కొత్తపేట పరిధిలోగల 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, ఈ విషయాన్ని పరిసర గ్రామాల ప్రజలు, రైతులు గ్రహించి విద్యుత్ అధికారులకు సహకరించాలని ఎలక్ట్రిసిటీ ఏఈ ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.

### ప్రతిభ కలిగిన విధ్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు : కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్

**బేగంపేట మే 29,ప్రభాతవార్త**
రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని పేద, మధ్యతరగతికి చెందిన వారితో పాటు 10వతరగతి, ఇంటర్, డిగ్రీలో మంచి మార్కులు సాధించిన విధ్యార్థులకు ప్రోత్సాహక స్కాలర్‌షిప్‌లను ఇవ్వనున్నట్లు రాంగోపాల్‌పేట కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్ తెలియజేసారు. గురువారం పాన్‌బజార్‌లోని కార్పొరేటర్ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో బీజేపీ నాయకులతో కల్సి ఆమె మాట్లాడారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీలో మంచి మార్కులు సాధించిన విధ్యార్థులకు వారి ప్రతిభ ఆధారంగా మొదటి మహుమతి రూ 10వేల రూపాయలు, రెండవ బహుమతి కింద రూ 5000లు, మూడవ బహుమతి కింద రూ 2500లు, మరో 10మందికి వెయ్యి రూపాయల చొప్పున అందజేయనున్నట్లు ఆమె వెల్లడించారు. స్కాలర్ షిప్ దరఖాస్తు ఫారంను జూన్ 1 నుంచి పాన్ బజార్‌లోని బీజేపీ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో తీసుకోవాలన్నారు. ఫారం పూర్తి చేసి జూన్ 15లోగా కార్యాలయంలో అందజేయాలన్నారు. గడచిన మూడు సంవత్సరాల నుంచి పంపిణీ చేస్తున్న నోట్ బుక్స్‌ను ఈ సంవత్సరం కూడా 400 మంది విధ్యార్థులకు యధావిధిగా పంపిణీ చేస్తామని ఆమె తెలిపారు.

**కేంద్రమంత్రి సహకారంతో డివిజన్‌ను అభివృద్ధిలో నిలిపాం....**

కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి సహకారంతో రాంగోపాల్ పేట డివిజన్‌ను అభివృద్ధి పథంలో నిలిపామన్నారు. తమ పరిధిలో అందిన నిధులను ఉపయోగించి ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టామన్నారు. ఇంకా ఎన్నో సమస్యలు పరిష్కరించాలంటూ స్థానికుల నుంచి విజ్ఞప్తులు వచ్చినా నిధుల లేమి కొరతతో పూర్తి స్థాయిలో చేయలేకపోయామన్నారు. ప్రజలు తమకు మరో సారి అవకాశం కల్పిస్తే డివిజన్‌లో అసంపూర్తిగా నిల్చిపోయిన పనులను పూర్తి చేస్తానని, డివిజన్‌ను సుందరంగా మారుస్తానని కార్పోరేటర్ సుచిత్రా శ్రీకాంత్ వెల్లడించారు. కోవిడ్ సమయంలో కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి తాను చేయగలిగిన పనులన్నీ చేసానన్నారు. డివిజన్‌లో వివిధ రకాలైన అభివృద్ధి పనులు చేపట్టామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేతలు ఎస్. ఆర్. మల్లేష్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చీరె శ్రీకాంత్, ఆనంద్‌వ్యాస్, గోపి కిషన్ శ్రీనివాస్ యాదవ్, నరేంద్రపాల్, ప్రవీణ్, ధనరాజ్, మహేష్, వేణు, శ్రీనివాస్ ,శీను, స్వప్న, నితీష్‌బోలే తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్.

### చనిపోయిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి




ప్రసంగిస్తున్న భారతీయ ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్ (బీపీటీఎంఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి

**చిక్కడపల్లి, మే 29 ప్రభాతవార్త:**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం రద్దు చేయాలని భారతీయ ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్ (బీపీటీఎంఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి డిమాండ్ చేశారు. గురువారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని బిఎంఎస్ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. నేడు నగరంలో షాదిఫ్ అనే ఆటో డ్రైవర్ మహాలక్ష్మి పథకంతో గిరాకీలు లేక ఆటో నడవక ఆటో కిరాయిలు కట్టలేక , ఆర్థిక బాధలు తట్టుకోలేక లోటస్ పాండ్ జగన్ ఇంటిప్రక్క, చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు. రేవంత్ రెడ్డి వెంటనే చనిపోయిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు రూ.25 లక్షల ఎగ్రేషియా చెల్లించాలని, ఆటో డ్రైవర్ల ఆత్మ హత్యలకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పూర్తి బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని అన్నారు. తెలంగాణలో అన్ని పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మహాలక్ష్మి పథకంకు వ్యతిరేకంగా మాట్లాడాలని అన్నారు. ఆటో డ్రైవర్లకు రేవంత్ ప్రభుత్వంలో భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**'తెలుగు వెలుగు' సమాఖ్య కార్యక్రమాల సమావేశం**

**చిక్కడపల్లి, మే 29 ప్రభాతవార్త:** యువభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ, మానస ఆర్ట్ థియేటర్స్, ఐఎంసి కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో 'తెలుగు వెలుగు' సమాఖ్య కార్యక్రమాల సమావేశం జూన్ 1న నిర్వహించబోతున్నట్లు నిర్వాహక సంస్థ కార్యదర్శులు జిడిగుంట వెంకటరావు, రఘుశ్రీ, కళాశాల ప్రిన్సిపాల్ కూర రఘువీర్ వివరించారు. నగరంలోని కళాశాల ప్రాంగణంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దూరదర్శన్ కేంద్రం పూర్వ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆర్. అనంతపద్మనాభరావు పాల్గొంటారని, 'తెలుగు సాహిత్యంలో లలిత, సినీ గీతాల వికాసం' అంశంపై తెలుగు విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు డాక్టర్ నోరి రాజేశ్వర రావు ప్రసంగిస్తారని, హరికథాగాన కార్యక్రమంలో భాగంగా 'ఆధిభట్ల నారాయణదాసు విరచిత 'సీతాకల్యాణం' హరికథ అంశంపై కాకర్ల హనుమంతరావు గానం చేస్తారని, వయోలిన్‌పై డాక్టర్ పాణ్యం దక్షిణామూర్తి వాద్యసహకారాన్ని అందిస్తారన్నారు. ఆత్మీయ అతిథులుగా యువభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక సమావేశకర్త ఆచార్య వంగపల్లి విశ్వనాథం, మానస ఆర్ట్ థియేటర్స్ అధ్యక్షుడు బండారుపల్లి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

### జైహింద్ సభకు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



జైహింద్ యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**కెపిహెచ్‌బి కాలనీ, మే 29, ప్రభాతవార్త**
ఏఐసిసి ఆదేశాల మేరకు జైహింద్ యాత్ర టిపిసిసి ఆధ్వర్యంలో గురువారం బాచుపల్లిలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులతోపాటు టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీగా తరలి వెళ్లి సభ విజయవంతం కావడానికి తమ వంతు కృషి చేశారు. బాచుపల్లి పిఎన్ఆర్ కాలేజీ నుంచి సభాస్థలి వరకు రమేష్ ముందుండి కార్యకర్తలను నడిపించారు. సభ విజయవంతం కావడంతో కూకట్పల్లి పార్టీ కార్యకర్తలను నాయకులను ఆయన అభినందించారు.

### తెలంగాణా పింక్‌బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



నూతనంగా ఎన్నికైన కార్యవర్గం

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:**
అమెచ్యూర్ తెలంగాణా పింక్‌బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. బేగంపేటలోని మారిగోల్డ్ హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షునిగా ఐఏఎస్ అధికారి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా డా. టి. దశరథ రాం రెడ్డి, సుచరిత ఠాకూర్‌డా. రాజా రావుప్రధాన కార్యదర్శిగా జగన్మోహన్ గౌడ్, సహ కార్యదర్శులుగా కోము వెంకట్, పీ.బి. చక్రపాణిఖజానాదారు కలీమ్ అహ్మద్, సభ్యులుగామారి సుధాకర్, కిరణ్ చారి, రాజని, ఎన్. చంద్రశేఖర్‌లు ఎన్నికయ్యారు. ఈఎన్నికల ప్రక్రియను న్యాయవాది ప్రవీణ్ రిటర్నింగ్ ఆఫీసర్‌గా సమర్థంగా పారదర్శకంగా నిర్వహించారు. ఈ సమావేశానికి పర్యవేక్షకులుగా చెతన్ సనిల్, అఖిల భారత పికల్బాల్ అసోసియేషన్ నిఖిల్ మాథురే, ఖజానాదారు అఖిల భారత పికల్బాల్ అసోసియేషన్, అలెగ్జాండర్ ఫ్రాన్సిస్, మల్లా రెడ్డిలు వ్యవహరించారు.

## పైప్‌లైన్ నిర్మాణ పనులు ప్రారంభం



పైప్‌లైన్ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న భానుకానర్మద తదితరులు

**కంటోన్మెంట్, మే 29 ప్రభాతవార్త:**
సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని 3వ వార్డ్ హ్యాపీ ఎన్‌క్లేవ్ లో కంటోన్మెంట్ బోర్డ్, కాలనీ నిధులతో మంచి నీటి సరఫరా పైప్ లైన్ నిర్మాణ పనులను కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే రోజుల్లో జ్యోతి కాలనీలో కాలనీ, కంటోన్మెంట్ నిధులు రూ. 50 లక్షలతో అభివృధి పనులు ప్రారంభిస్తామని, అలాగే కంటోన్మెంట్ పరిధిలో ఏ కాలనీలో అయినా కాలనీ వాసులు స్వచ్ఛందంగా ముందుకు వస్తే ఆయా కాలనీలో నిర్మాణ పనులు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు అరుణ్, బిజెపి సీనియర్ నాయకులు బిఎన్ శ్రీనివాస్ మధు, రమేష్, వనిత, వినోద, అనురాధ, సబిత, ప్రవీణ్, కామిని, సంగీత, అశోక్, రంగప్ప, విమాన్‌నగర్ కాలనీ ప్రెసిడెంట్ సిఎచ్ రాజేశం, జనరల్ సెక్రటరీ చంద్ర శేఖర్, శర్మ, కృష్ణన్, లీల, సురేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

### అగర్వాల్ సమాజం అభివృద్ధికి కృషి



అగర్వాల్ సమాజ్ ప్రతినిధులు

**చార్మినార్,మే 29 ప్రభాతవార్త :**
అగర్వాల్ సమాజం అభివృద్ధి కోసం తన శాయ శక్తుల కృషి చేస్తానని అగర్వాల్ సమాజ్ అశోక్ నగర్ శాఖ అధ్యక్షులుగా నియ మితులైన వ్యాపారవేత్త సంజీవ్ కుమార్ అగర్వాల్ తెలిపారు. పాతబస్తీ గుల్జారాహౌస్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ అగర్వాల్ సమాజ్ అశోక్ నగర శాఖ కొత్త కార్యవర్గాన్ని ఎన్ను కోవటం జరిగిందని, రెండు సంవత్సరాలు వరకు నూతన కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. అగర్వాల్ సమాజ్ అశోక్ నగర్ శాఖ అధ్యక్షులుగా వ్యాపారివేత్త సంజీవ్ కుమార్, ఉపాధ్యక్షులుగా ఫకీర్ చంద్ బన్సల్, కార్యదర్శిగా సత్యనారాయణ గుప్తా, సంయుక్త కార్యదర్శిగా గోపాల అగర్వాల్, కోశాధికారిగా అమిత్ అగర్వాల్, కేంద్రీయ సమితి సభ్యురాలుగా పూజా గుప్తా, కార్యవర్గ సభ్యులుగా అజయ్ గోయల్, అశోక్ అగర్వాల్, రాజేష్ గుప్తా, మహేష్ అగర్వాల్, మహేష్ కుమార్ అగర్వాల్‌లు నియమితులయ్యారని కొత్త అధ్యక్షులు సంజీవ్ కుమార్ అగర్వాల్ తెలియజేశారు.

## కిరాణా షాప్ పై పోలీసుల దాడి

### -మద్యం బాటిళ్లు స్వాధీనం..

**కుత్బుల్లాపూర్, మే 29, ప్రభాతవార్త**
అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా మద్యాన్ని విక్రయిస్తున్న ఓ కిరాణా షాపుపై పోలీసులు దాడి చేసి మద్యం బాటిల్లు స్వాధీనం చేసుకున్న సంఘటన పెట్ బషీరా బాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వెన్నెలగడ్డ కాలనీలో ఒక కిరాణా షాప్‌లో ప్రభుత్వ నిభందనలు ఉల్లఘించి ఎటు వంటి అనుమతులు లేకుండా మద్యం అమ్ముతున్నారని పోలీ సులకు విశ్వసనీయ సమాచారం అందింది. గురువారం ఉదయం 6గంటల సమయంలో పోలీస్ వారు వెళ్లి కిరాణా షాప్‌లో సోదా చెయ్యగా అందులో ఒక వ్యక్తి మద్యం అమ్ము తున్నాడు. మొత్తం 20.890 లీటర్ల మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గత రెండు నెలల నుండి అతను ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉదేశ్యంతో ఈ విదంగా కొంచం కొంచంగా మద్యం తెచ్చుకుని కొన్న ధర కంటే ఎక్కువ ధరకు అమ్ముతున్నాడని విచారణలో తెలిసింది. పోలీస్ వారు మద్యం బాటిల్స్‌తో పాటుగా అతనిని పోలీస్ స్టేషన్‌కి తదుపరి దర్యాప్తు నిమిత్తం తీసుకుని వెళ్లారు.




గంగమ్మ తల్లికి పూజలు చేస్తున్న హరికృష్ణ తదితరులు

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హరికృష్ణ

**సిద్దిపేట రూరల్, మే 29, ప్రభాతవార్త :** కాంగ్రెస్ సర్కారు అధికారం లోకి వచ్చిన నాటి నుంచి రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని రాఘవాపూర్ గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్ద చెరువు నుంచి బండల కుంటకు నీటిని విడుదల చేసి మాట్లాడారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు సర్కారు ఎకరాకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించడానికి రాష్ట్రంలోనే సిద్దిపేట జిల్లాకు అధిక నిధులు విడుదల చేసిందన్నారు. త్వరలోనే పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పక్షాన నష్టపరిహారం అందించడంజరుగుతుందన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎరువులు, విత్తన్నాలు అందుబాటులో ఉంచడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. బండలకుంటలోకి నీటిని విడుదల చేయడంతో ఎంతో మంది రైతులకు మేలు జరుగుతుందన్నారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధరను అందించిందన్నారు. రైతుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సాంబమూర్తి, రాములు, అంజిరెడ్డి వెంకటి, సంయిద్దీన్, రమేష్, మహిపాల్‌రెడ్డి, రఘుపతి, ఎల్లయ్య, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

### జాతీయ యువజన విభాగం అవార్డుగ్రహీత నర్సింహులు



ఉచిత వేసవి క్రీడా శిబిరంలో పాల్గొంటున్న విద్యార్థులు

**గజ్వేల్ టౌన్, మే 29, ప్రభాతవార్త :** క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు, జాతీయ యవజన అవార్డు గ్రహీత డాక్టర్ దేశబోయిన నర్సింలు అన్నారు. గురువారం గజ్వేల్ మండలం కొడకండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో జిల్లా యువజన సంక్షేమ, క్రీడల శాఖ సహకారంతో వ్యాయామ ఉపాధ్యాయురాలు విశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హ్యాండ్ బాల్‌లో ఉచిత వేసవి క్రీడ శిబిరను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు మానసికోల్లాసం, శారీరక ఎదుగల ఎంతో అవసరమన్నారు. చిన్నతనం నుంచే క్రీడల పట్ల అసక్తి పెంచుకోవాలన్నారు. క్రీడాపోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలై బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకొవద్దన్నారు. క్రీడల్లో రాణించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో కోచ్ విశాల, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### కుకునూరుపల్లిలో ఈజిఎస్ ఐకెపి కార్యాలయాలను ఏర్పాటు చేయాలి : సంపత్‌రెడ్డి



డిఆర్‌డిఒకు వినతి పత్రం అందిస్తున్న బిజెపి నాయకులు

**కొండపాక, మే 29, ప్రభాతవార్త :** కుకునూరుపల్లిలో పూర్తిస్థాయిలో ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు అనుముల సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం డిఆర్‌డిఒ పిడి జయదేవ్‌కు కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండల కుకునూరుపల్లి మండల కేంద్రంగా ఏర్పాటైనప్పటికిని ఎంజిఎన్‌అర్‌ఈజిఎస్, ఐకెపి కార్యాలయాలను ఇప్పటి వరకు ఏర్పాటు చేయకపోవడంతో అ చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు కొండపాకకు పోవడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నరన్నారు. పాత పద్దతిలోనే కొన్ని గ్రామాల ప్రజలు జగదేవ్‌పూర్‌కు, మరికొన్ని గ్రామాల ప్రజలు కొండపాకకు వెళ్తున్నారని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచకొని వెంటనే కుకునూరుపల్లిలో ఇప్పటి వరకు ఏర్పాటు చేయాని ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటుకు చర్యలు తీసుకొవాలని అయన కోరారు. అయన వెంట బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

### జనుము సబ్సిడీ విత్తనాలు పంపిణీ

**మునిపల్లి,మే 29(ప్రభాతవార్త):**మునిపల్లి మండలం తాటపల్లిలో గురువారం జనుము, జినుగు సబ్సిడీ విత్తనాలను రాయికోడ్ మార్కెట్ కమిటి చైర్మన్ మంతూర్ సుధాకర్‌రెడ్డి పంపిణి చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడిపై అందజేస్తున్న విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పెద్దలోడిలో ఇందరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకమిటి చైర్మన్ కచూర్‌రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సతీష్, మాజీ ఎంపిపి రాంరెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ విజయకుమార్, ఎఎంసి డైరెక్టర్ దిగంబరం, మహిపాల్, ఎఓ అనిత, ఎఈఓ రహ్మాన్ పాల్గొన్నారు.

### పంటల్లో రసాయనిక ఎరువులను తగ్గించాలి

**నర్సాపూర్ మే 29, ప్రభాతవార్త:** పంటల్లో రసాయనిక ఎరువులను తగ్గించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. గురువారం నర్సాపూర్ మండల పరిధిలోని ఖాజీపేట, బ్రాహ్మణపల్లి, ఆవంచ గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతలకు పంటలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పంటలపై ఎరువుల యాజమాన్యం, యూరియా వాడకం తగ్గించడం, రసాయనిక ఎరువులు వాడటంవల్ల కలిగే నష్టాలను తెలియజేయడం, సేంద్రీయ ఎరువుల వాడకం, వరి పత్తి పంటల సాగులో తీసుకోవలసిన మెలుకువలు, వరి పంటల యాజమాన్యం, సస్యరక్షణ చర్యలు, పురుగుల మందుల వాడకం, పంటల మార్పిడి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం మండల వ్యసాయాధికారి దీపిక మాట్లాడుతూ విత్తన కొనుగోలలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పచ్చిరొట్టె ఎరువుల వాడకంపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా రైతులు అడిగిన సందేహాలను శాస్త్రవేత్తలు అడిగి తెలుసుకుని నివృత్తిచేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ శాంతి, డాక్టర్ రవీందర్‌నాయక్, డాక్టర్ అమీర్‌పాషా, డాక్టర్ సుశీల, డాక్టర్ రాధిక, ఏఈవోలు రవివర్మ, దుర్గాప్రసాద్, లక్ష్మి, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రసవంలో మహిళ మృతికి చర్యలేవి..?

### ఆసుపత్రిపై చర్యల్లో అధికారుల అలసత్వం...?.. న్యాయం కోసం కుటుంబ సభ్యుల ఎదురుచూపులు


జిల్లా వైద్యాధికారుల విచారణ (ఫైల్ ఫోటో)


బాధిత కుటుంబ సభ్యుల నిరసన (ఫైల్ ఫోటో)

**రామాయంపేట, మే 29, ప్రభాతవార్త :** వైద్యుల తప్పుడు చికిత్స, నిరక్ష్యం వల్లే ప్రసవంలో తల్లి, బిడ్డ ప్రాణాలు కోల్పోయారని అధికారిక విచారణతేల్చి, ఏడాది గడిచినా ఇప్పటివరకు బాధ్యులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై వైద్య ఆరోగ్యశాఖ పనితీరుపట్ల సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా వైద్యాధికారి వీడియో రికార్డింగ్ చేస్తూ చేపట్టిన, విచారణ నివేదికలో స్పష్టమైన ఆధారాలు ఉన్నా, ఏడాది కాలంగా జిల్లా కలెక్టర్‌ను, ఓ ప్రజాప్రతినిధి ఒత్తిడి చేస్తుండడంతో చర్యలు తీసుకోకుండా ఆగుతుందనే ప్రచారానికి బలం చేకూరినట్టయింది. సామాన్య కుటుంబానికి చెందిన ఆ మహిళకు న్యాయం చేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగం మీద ఉండగా, ఏడాది కాలంగా చట్టం మౌనంగా ఉంటే తప్పు చేసిన వారిని కాపాడడానికి అధికార బలాన్ని వాడుతున్నట్లుగా ఉందని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది. రామాయంపేట పట్టణంలోని ఒక ప్రైవేటు హాస్పిటల్‌లో 2024 లో జరిగిన ఈ హృదయ విదారక సంఘటన స్థానికుల మనసుల్లో ఇప్పటికీ మాయని గాయంగా మిగిలిపోయింది. గత సంవత్సరం మే 16న, ప్రసవం కోసం గర్భిణీగా ఆసుపత్రిలో చేరిన బైరం ఎస్తేర్ (21) అనే మహిళ, హాస్పిటల్ వైద్యుల తప్పిదం, నిరక్ష్యంతో మృతిచెందిన సంఘటనకు ఏడాది పూర్తయింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, వైద్యాధికారుల బృందం ఆస్పత్రిని సందర్శించి, వీడియో రికార్డింగ్‌తో సహా విచారణ జరిపింది. విచారణలో ఆస్పత్రి వైద్యులు, అధిక మోతాదులో మందులు ఇవ్వడం వల్ల తీవ్ర రక్తస్రావం అయిందని, పరిస్థితి విషమించిన తర్వాత కూడా, హైదరాబాద్ పంపే సమయంలో తీవ్ర నిరక్ష్యం వహించినట్లు, అవసరమైన వైద్యసహాయం అందించడంలో విఫలమైనట్లు విచారణలో స్పష్టమైనట్లు, విచారణ వైద్య బృందం ఆనాడుమీడియాకుసైతం తెలిపారు. తదుపరి చర్యలు జిల్లా కలెక్టర్ తీసుకుంటారని వెల్లడించారు. ఏడాదిగా బాధిత కుటుంబం న్యాయం కోసం ఎదురుచూస్తున్నారు. విచారణలో తప్పని తేలినా, ఆసుపత్రిపై ఇప్పటివరకూ చర్యల్లేవని స్పష్టం అవుతోంది. ఈ ఘటన ఒక కుటుంబం బాధను మాత్రమే కాదు, అధికార యంత్రాంగంలోని నిరక్ష్యాన్ని కూడా బయటపెట్టింది. ఏడాది కాలంగా న్యాయం కోసం ఎదురుచూస్తున్న కుటుంబానికి త్వరలోనే న్యాయం జరగాలని, జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా స్పందించి, ఆప్రైవేటు హాస్పిటల్‌పై తగిన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారు.



క్లారిటీ పరిశ్రమ ఇచ్చిన కుట్టు మిషన్లు

## పంపిణీకి నోచుకోని కుట్టుమిషన్లు..?

### మహిళ శక్తి భవనంలో తుప్పుపడుతున్న వైనం

**గుమ్మడిదల, మే 29(ప్రభాతవార్త) :** గ్రామీణ పేదరిక నిర్మూలన కోసం జిల్లా గ్రామీణవృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కేంద్రంలోని బొంతపల్లి వార్డులో మహిళలకు కుట్టుమిషన్ల శిక్షణ రెండేళ్ల క్రితం శిక్షణ ఇచ్చారు. దీనికి గాను స్థానిక పారిశ్రామికవాడలోని క్లారియంట్ పరిశ్రమ యాజమాన్యం 50 కుట్టుమిషన్లను మహిళల కోసం అందజేసింది. అలాగే పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సొంత నిధులు కేటాయించి 12 కుట్టుమిషన్లను అందజేశారు. శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు ఈ కుట్టుమిషన్లను అందజేయాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి రెండు సంవత్సరాల క్రితం సూచించినప్పటికి ఇప్పటికీ అందజేయలేదు. దీంతో కుట్టుమిషన్లు బొంతపల్లిలోని వీరభద్రనగర్ కాలనీలోని మహిళా శక్తి భవనంలోనే ఉన్నాయి. అంతేకాదు 66 కుట్టు మిషన్లలో 6 మాయమైనట్లు మహిళలు ఆరోపిస్తున్నారు. విలువ సుమారు నాలుగు లక్షల వరకు ఉంటుందని మహిళలు ఆరోపిస్తున్నారు. కాగా రెండేళ్ల నుంచి మహిళాశక్తి భవనంలో ఉండడంతో కుట్టు మిషన్లు తుప్పుపట్టి పాడైపోతున్నాయని మహిళలు ఆరోపిస్తున్నారు. మహిళల జీవనోపాధి కోసం వచ్చిన కుట్టు మిషన్లు వెంటనే పంపిణీ చేయాలని శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు కోరుతున్నారు. ఈవిషయంపై సంబంధిత మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించిన అర్హులైన మహిళలకు అందజేయాలని కోరుతున్నారు.

## పేదల ఇంటి కల సాకారం

**కొత్తూరు, ప్రభాతవార్త, (మే29) :** పేదలకు సొంతింటి కలను నిజం చేయడంలో ఇందిరమ్మ గృహ పథకం కీలక పాత్ర పోషిస్తున్నదని స్థానిక కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు జె.సుదర్శన్ గౌడ్, వైస్ చైర్మన్ డోలి రవి పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని నిరుపేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు, మంజూరైన లబ్దిదారుల గృహాలకు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేదల జీవితాల్లో వెలుగు నింపే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తూ, నలుగురికి అండగా ఉండేలా నిరుపేదలకు ఆశ్రయం కలిగించేలా ఈ పథకాన్ని అభివృద్ధి చేస్తుందని వెల్లడించారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి, ప్రయత్నాలతో తొలివిడతలో అర్హులైన పలువురికి ఇళ్లు మంజూరయ్యాయని, ఇదిప్రజలకు ఆశాకిరణంగా నిలుస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని విడతల్లో ఇండ్లు లేని పేదలందరికీ గృహాలు మంజూరు చేయనున్నట్లు వారు వెల్లడించారు. పాశం కృష్ణ, శివశంకర్‌గౌడ్, కుమ్మరి సురేష్, పాల్గొన్నారు.

### జాతీయ ఉపాధి హామీ పనులతో రోడ్డు

**చౌడపూర్ మే29 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మక్త వెంకటాపూర్ గ్రామం నుండి కొత్తపల్లి వరకు జాతీయ ఉపాధి హామీ నుండి మట్టిరోడ్డును నిర్మించే పనులను గురువారం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు అశోక్‌కుమార్ ప్రారంభించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల మధ్య రాకపోకలకు, దూరాన్ని తగ్గించేందుకు మట్టి రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు.

## రాయితీ జీలుగ విత్తనాలలు పంపిణీ

**నవాబుపేట మే 29, ప్రభాతవార్త :** ప్రభుత్వం 50 శాతం రాయితీపై సరఫరా చేసిన జిలుగ విత్తనాలను రైతులకు గురువారం చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య మండల కేంద్రంలోని రైతు వేదికలో పంపిణి చేశారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించిన భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఆయనవేరు వేరు కార్యాక్రమాల్లో మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా రాయితీపై ఏలాంటి విత్తనాలైనా ఏలాంటి పరికరాలైనా పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొన్ని సందర్భాల్లో వాటిని నిర్లక్ష్యం చేస్తుంటారని ఆయన అన్నారు.ప్రభుత్వ సంకల్పాన్ని నెరవేర్చాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్ళ నిర్మాణంజరగాలని లేనిపక్షంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ముందుగానే నిబంధనలకు లోబడి నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. బిల్లుల విషయంలో ఏలాంటి పైరవీలను నమ్మవద్దని అధికారులు పారదర్శకంగా అందజేస్తారని ఆయన చెప్పారు. పిఏసిఎస్, ఏఎంసి చర్మన్లుపోలీసురాంరెడ్డి,గీతాసింగ్,ఎంపిడివో అనురాధ, ఏవో జ్యోతి, డైరెక్టర్లునర్శింహరెడ్డి,రాములు,ఖదీర్,రాజశేఖర్‌రెడ్డి,సీనియర్ నాయకుడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్లు అందజేసిన ఎస్ఐ అరుణ్‌కుమార్

**నవాబుపేట, మే 29,ప్రభాతవార్త :** ఆయా కారణాలచేత పోయిన సీఈఐఆర్ ద్వారా రికవరీ చేసిన సెల్‌ఫోన్లను ఎస్ఐ అరుణ్‌కుమార్ గురువారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు దారులకు అప్పగించారు. మోమిన్‌పేట మండలం బాల్‌రెడ్డిగూడ చెందిన సునీత, ఆర్కతల గ్రామానికి చెందినపవన్‌లకు చెందిన సెల్‌ఫోన్లు పోయాయని ఫిర్యాదు చేశారని ఈనేపథ్యంలో సీఈఐఆర్ ద్వార రికవరి చేసి సెల్‌ఫోన్లను వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఫిర్యాదు దారులు సేలీసులకు ధన్యవాదాలుతెలిపారు.ఏదైనాకారణం చేత సెల్ ఫోన్లు పోయినట్లయితే రికవరీ చేయడానికి అవకాశం ఉన్నదని అయినప్పటికి ముందు జాగ్రత పడాలని ఎస్ఐ అరుణ్‌కుమార్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ అటవీ సంపదకు నష్టం

**ఘట్‌కేసర్, మే 29, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో దేశంలో మారణహోమం కొనసాగిస్తుందని, కార్పొరేట్ స ంస్థలకు అటవీ సంపదను కట్టబెట్టడం కోసం దేశ పౌరులను చంపడమేఅని సీపీఎం నాయ కులు చింతల యాదయ్య, ఎన్.సబితలు విమర్శించారు. ఘట్‌కేసర్ పట్టణం లోని సీపీఎం కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో అటవీ సంపదకు తీవ్రనష్టం వాటిల్లితుందన్నారు.పౌరుల ప్రజాస్వామిక హక్కులను కాలరాసే విధంగా బిజెపి విధానాలు ఉన్నాయని ప్రజాస్వామ్య పరిరక్షణకు ఐక్యం ఉద్యమించాలని వారు సూచించారు. ఈసమావేశంలో సీపీఎం మండలకమిటీసభ్యులుకడమంచియాదగిరి,కె.చంద్రమోహన్ పాల్గొన్నారు.

## కేంద్రమంత్రిని కలిసిన ఎస్‌సి,ఎస్‌టి ఔత్సాహికులు

**ఘట్‌కేసర్, మే 29,ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని తెలంగాణ టూరిజం ప్లాజాలోఎస్‌సీ/ఎస్‌టీ ఔత్సాహికులు కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలశాఖ జితిన్‌రామ్‌మాంఝీని కలిశారు.దళిత్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (డిక్కీ)తెలంగాణ బృందం మంత్రిని కలిసి ఎస్‌సీ/ఎస్‌టీ ఔత్సాహికులు ఎదుర్కొంటున్న కీలక విధానాలు, ఆవరోధాలు, అవకాశాలపై చర్చించారు. డిక్కీ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ నర్రా రవి కుమార్, రాష్ట్ర అధ్యక్షులు దాసరి అరుణ, సీనియర్ సభ్యులుసీతారాం, రాష్ట్ర కన్వీనర్ ఎం.అరుణ్‌కుమార్, సమన్వయకర్త దాసరినారాయణ, సహ- కన్వీనర్ వి.గౌతమ్, కరీంనగర్ జిల్లా సమన్వయకర్త టల్ల వెంకటేష్, క్రియాశీలక సభ్యులు బాల నారాయన, భాను, డి.రవి, భూపాల్ పాల్గొన్నారు.

# బొంతపల్లి పారిశ్రామికవాడలో తరచూ అగ్ని ప్రమాదాలు

### అందని దూరంలో ఫైర్ స్టేషన్

**గుమ్మడిదల మే 29(ప్రభాతవార్త) :** గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి పారిశ్రామిక వాడలో తరచూ పలు కంపెనీలలో షార్ట్‌సర్క్యూట్ లేదా రసాయన కెమికల్స్‌చర్య ద్వారా తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. టైర్ల పరిశ్రమ, ప్లాస్టిక్, పేపర్ తయారీ పరిశ్రమలు, రైతులు పండించిన పశుగ్రాసం,గడ్డివాములు ఉండడం మూలంగా అనుకోని విధంగా ప్రమాదం సంభవిస్తే సకాలంలో ప్రభుత్వ అగ్నిమాపక సిబ్బంది స్పందించాలంటే జీడిమెట్ల అగ్నిమాపక కేంద్రం 25 కిలోమీటర్ల దూరంలో సంగారెడ్డి అగ్నిమాపక కేంద్రం 35 కిలోమీటర్ల దూరంలో నర్సాపూర్ అగ్నిమాపక కేంద్రం 12 కిలోమీటర్లు దూరంలో ఉండడం అవి స్పందించి వచ్చేవరకు ఆలస్యం కావడంతో ఆస్తి నష్టం అలాగే ప్రాణ నష్టం భారీగా జరుగుతుంది. తక్షణమే సహాయం కింద తమ సొంత పారిశ్రామిక అగ్నిమాపక శకటాలు ఏర్పాటు చేసుకున్న హెట్రో, క్లారియంట్ పరిశ్రమలో ఉన్న అగ్నిమాపక సిబ్బంది స్పందించి కొంతమేరకు నష్టాన్ని తగ్గించిన తగినంత ఫైర్ ఇంజన్ల పెద్దవి లేకపోవడం ఆస్తి నష్టానికి దారితీస్తుంది. గత కొన్ని సంవత్సరాల నుండి పారిశ్రామికవాడలో ఎక్కడ ఏంజరిగినా పై పరిశ్రమ ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను కొంతమేరకు అదుపులోకి తీసుకువస్తారు.ప్రభుత్వం అగ్నిమామక ఫైర్‌ఇంజన్లు వచ్చేవరకు పరిశ్రమ పూర్తిగా బుగ్గిపాలు కాక తప్పడం లేదు సమయం స్పందిస్తున్న ఆయా పరిశ్రమల అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్లు స్పందించడంపై స్థానిక నాయకులు ప్రజలు పలువురు వాటిని ప్రశంసిస్తున్నారు. కష్టకాలంలో తోటి చిన్న పెద్ద పరిశ్రమలను అగ్ని ప్రమాదం నుంచి కాపాడడం వల్ల పరిశ్రమలకు దగ్గర్లో ఉన్న గ్రామాల ప్రజలను రక్షించిన వారవుతున్నారు.

### ఫైర్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయాలి

#### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు తరచూ అగ్నిప్రమాదాలపై స్పందిస్తూ బొంతపల్లి గుమ్మడిదల పారిశ్రామికవాడలో చిన్న పెద్ద పరిశ్రమలు కలిపి 50 వరకు ఉంటాయి. అందరూ కలిసికట్టుగా సిఎస్‌ఆర్ నిధులను కేటాయించి వేరే ప్రాంతానికి తరలించకుండా ప్రమాదం జరిగినప్పుడు తప్పించుకోవడానికి ఫైర్‌స్టేషన్‌ను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని పలువురి పరిశ్ర మల ప్రతినిధులను కోరారు. ఫైర్ స్టేషన్ ఏర్పాటు కోసం స్థానిక నాయకులు అధికారులు పార్టీలకతీతంగా పూర్తి మద్దతు ఇవ్వాలని కోరారు.


బుగ్గిపాలైన పరిశ్రమ(ఫైల్‌ఫోటో)



మంటలు ఆర్పుతున్న ఫైర్ ఇంజన్లు


పరిసరాలను శుభ్రం చేస్తున్న దృశ్యం

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**రామాయంపేట, మే 29, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అక్కన్నపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి సరిత అన్నారు. మండల పరిధిలోని అక్కన్నపేట గ్రామంలో గురువారం పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామంలోని పిచ్చి మొక్కలను తొలగించడం, రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని శుభ్రం చేయడం వంటి పనులు చేపట్టారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి సరిత తెలిపారు.వర్షాకాలంలో దోమలు, ఇతర కీటకాల వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, గ్రామస్తులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహనకల్పించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిలవకుండా చూసుకోవాలని, తడిసిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు.

## యోగాతో మానసిక ఆరోగ్యం : మద్దెల భరత్


యోగా చేస్తున్న దృశ్యం

**రామాయంపేట, మే 29, ప్రభాతవార్త :** ప్రతిరోజూ యోగా చేయడం వల్ల శరీరికంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండడమే కాకుండా, జీవిత కాలం కూడా మెరుగవుతుందని యోగ గురువు మద్దెల భరత్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆయుష్ శాఖ ఆదేశానుసారం, రామాయంపేటలో గురువారం నిర్వహించిన యోగ శిక్షణ కార్యక్రమంలో మద్దెల భరత్ చిన్నారులకు ఉచితంగా శిక్షణ అందించారు. పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో యోగ ప్రోటోకాల్ ప్రకారం ప్రార్థన, ధ్యానం, ప్రాణాయామం, వివిధ ఆసనాలపై శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ, పిల్లలు చిన్న వయసులో నుంచే యోగాను అలవర్చుకుంటే భవిష్యత్తులో వారు ఆరోగ్యవంతులుగా, ఏకాగ్రతతో ఉన్నవారిగా తయారవుతారని అన్నారు. కార్యక్రమంలో పలువురు పిల్లలు పాల్గొని యోగ అభ్యాసం చేశారు.

## వికలాంగులకు భవనం ఏర్పాటు చేయాలి


ఎంపి చామలకు వినతి పత్రాన్ని అందించిన వికలాంగులు

**చేర్యాల, మే 29, ప్రభాతవార్త :** చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూళ్మిట్ట మండలాలకు చెందిన వికలాంగులు ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డిని, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందించారు. గురువారం చేర్యాలలోని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో వారిని కలిసి చేర్యాల పరిధిలో వికలాంగులకు కమ్యూనిటీ భవనం కావాలని తెలిపారు. కలిసినవారిలో మోటం గణేష్, తుమ్మలపల్లి అనిల్, తాండ్ర సత్తయ్య, సుందరగిరి బాలరాజు పాల్గొన్నారు.

### సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపి ఛామల...

**చేర్యాల, మే 29,ప్రభాతవార్త :** పేద సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని భువనగిరి ఎంపి ఛామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు.గురువారం చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూళ్మిట్ట మండలాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి కార్యక్రమాన్ని చేర్యాల పట్టణంలోని కొమ్మూరి క్యాంపు కార్యాలయంలో భువనగిరి ఎంపి ఛామల కిరణ్ కుమార్‌రెడ్డి,జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితో కలిసి బాధిత కుటుంబాలకు అందించారు.అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య ఖర్చులకు సీఎం సహాయనిధి ఎంతో దోహద పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి,కామిడి జీవన్‌రెడ్డి, పూర్మ ఆగంరెడ్డి, మంజె మల్లేశం, కొమ్ము రవి, మహదేవుని శ్రీనివాస్, దాసరి శ్రీకాంత్, మ్యాక మల్లేశం, కోల సాయిలు, అందె నాని, బండి శ్రీనివాస్, మల్లిగారి నర్సింహులు, నామినేటెడ్ డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### కురుమ సంఘం భవనానికి భూమి పూజ...

**చేర్యాల, మే 29, ప్రభాతవార్త :** మండలంలోని ఆకునూరు గ్రామంలో యాదవ సంఘం నూతన భవనం ప్రారంభోత్సవంతో పాటు కురుమ సంఘం భవనానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,భువనగిరి ఎంపి ఛామల కిరణ్ కుమార్‌తో కలిసి భూమి పూజ చేశారు.కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి,మాజీ జెడ్పీటీసి గిరికొండల్‌రెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందిగా రాకేష్ కృష్ణ,అందె నానిబాబు,చెక్కూరి కమలాకర్,భూమని బాలరాజు,బియ్య మహేష్,కురుమ సంఘం నాయకులు కంచరాములు,శవల్ల రాజయ్య,అందె అశోక్,కొలుపుల యాదగిరి,శ్రీనివాస్,బండారు కనకయ్య,బరిగే వేణు,ఆకుల రాజు,ఉడత బాలరాజు,వెలగల రఘువీరు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యంతో మహిళ మృతి

**సదాశివపేట, మే 29, ప్రభాతవార్త:** వైద్యుల నిర్లక్ష్యంగా ఓ మహిళ మృతి చెందిన సంఘటన పట్టణంలో గురువారం చోటు చేసుకుంది. పట్టణంలోని ఎస్ఎన్ ఆసుపత్రిలో మునిపల్లి మండలం కవంపల్లి గ్రామానికి చెందిన అన్నపూర్ణ(42) వాంతులు, విరోచనాలు అవుతుండటంతో చికిత్స నిమిత్తం ఈ నెల 22న ఆసుపత్రిలో చేరింది. అన్నపూర్ణను పరిక్షించిన వైద్యులు ఊపిరితిత్తుల్లో నీరు నిండిందని ఐసీయూలో ఉంచి చికిత్స అందించి ఆరోగ్య కుదట పడిందంటూ బుధవారం రాత్రి అన్నపూర్ణను జనరల్ వార్డుకు తరలించారు. గురువారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేస్తామని డాక్టర్లు బాధితులకు సూచించగా పొద్దునే అన్నపూర్ణ ఆసుపత్రి నుంచి ఏకంగా తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయింది. అన్నపూర్ణ కుటుంబ సభ్యులు ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగడంలో విషయం తెలుసుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

### నీటి గుంతలో పడి ఇద్దరు చిన్నారులు మృతి

**దోమ, మే 29, ప్రభాతవార్త:** నీటిగుంతలోపడి ఇద్దరు చిన్నారులు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గుండాల గ్రామములో గురువారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన గొల్ల మహేష్(11), కుక్కలి శివాతేజ(11) స్నేహితులు. గురువారం ఇద్దరు కలిసి పొలం దగ్గరకు వెళ్లి వస్తామని ఇంట్లోచెప్పి వెళ్లారు. గ్రామానికి చెందిన శ్రీకాంత్‌రెడ్డి పొలంలోని నీటి గుంతలో ఆడుకుంటున్నారు. ప్రమాదవశాత్తు కాలుజారి నీటి గుంతలో పడి మృతి చెందారు.ఈ విషయం శివాతేజ బామ్మర్ది గోవరదన్ చూసి కుటింబీకులకు చెప్పగా వెంటనే వెళ్లిచూడగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. గురువారం దోమ పోలిస్టేషన్‌లో పిర్యాదు చేశారు.



ఫర్టిలైజర్ ఇన్పుట్ డీలర్లకు సర్టిఫికెట్లు అందచేస్తున్న అదనపు కలెక్టర్

## ఇన్‌పుట్ డీలర్లకు సర్టిఫికెట్లు బహూకరణ

**కంగ్టి, మే 29, ప్రభాతవార్త:** రైతులకు అధికారులకు డీలర్లకు మధ్య వారధిగా ఉండాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. మండలానికి చెందిన 8 మంది ఇన్పుట్ డీలర్లకు 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని శిక్షణ ముగించుకున్న డీలర్లకు గురువారం సంగారెడ్డిలో ఆత్మ కమిటి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాలువాలతో సత్కరించి సర్టిఫికెట్లు బహుకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాటాడుతూ జిల్లాలోని 79 మంది దేశీ డీలర్లకు సర్టిఫికెట్లు అందచేశామన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా డీలర్లు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. దుకాణంలో స్టాక్ ఉన్నా నో స్టాక్ బోర్డులు పెట్టరాదన్నారు. కార్యక్రమంలో డిఏఒ శివప్రసాద్, ఎడి కరుణాకర్, దేవీ ట్రైనింగ్ మాజీ ఏడిఎ గులాం నబి, దేశి డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**సిర్గాపూర్, మే 29, ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గురువారం పూజాకార్యక్రమాలు నిర్వహించారు. మండల పరిధిలోని ఖాజాపూర్, పోచపూరు, గోసాయిపల్లి, నల్లవాగు, బొక్కస్‌గావ్, అంతర్‌గావ్ గ్రామాల్లో లబ్దిదారులు నిర్మించుకునే ఇళ్లకు ఎమ్మెల్యే పూజా కార్యక్రమాలు నిర్వహించి శ్రీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇళ్లు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ సతీష్ తివారి, ఏఈ అంకుష్, ఎంపిడిఓ మల్సూర్ నాయక్, పంచాయతీ కార్యదర్శులు మనీష్ పాటిల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ్‌రెడ్డి,, నాయకులు రాజేందర్‌పాటిల్, పండరీనాథ్‌పాటిల్, రవిపాటిల్, మోహన్ రెడ్డి, జ్ఞానేశ్వర్‌పాటిల్, జైరాజ్, శ్యామ్‌ముదిరాజ్, తరుణ్‌ముదిరాజ్, రామ్ కిషన్, కిషన్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, రమేష్, వీరచారి, కృష్ణమూర్తి, లక్ష్మయ్య, నరేందర్, రత్‌నాయక్, రాజు, ఉప్పరి విఠల్, సునీల్, శ్యామ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



షటిల్ కోర్టును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

**రామచంద్రాపురం, మే 29, ప్రభాతవార్త:** శేరిలింగంపల్లి నియోజకవర్గం భారతీ నగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజి కాలనీలో 93లక్షలతో చేపట్టే సిసి రోడ్డు నిర్మాణ పనులను, 23.50 లక్షల సిడిపి నిధులతో నిర్మించిన షటిల్ కోర్టును ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కార్పొరేటర్ వెన్నవరం సింధూఆదర్శ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల సంక్షేమ, అభివృద్ధే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. సిసిరోడ్డు నిర్మాణం పనులు నాణ్యతతో నిర్మించేలా చూడాలని బాధ్యులకు సూచించారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యానికి కృషిచేస్తానన్నారు. పార్క్ వీధిలో డ్రైనేజీ సమస్య ఉందని తెలుసుకున్న ఎమ్మెల్యే సంఘటన స్థలానికి చేరుకుని డ్రైనేజీ నిర్మాణానికి 10 లక్షల రూపాయల ప్రతిపాదనలు పెట్టాలని జలమండలి అధికారులు సూచించారు. కార్యక్రమంలో కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## విక్షిత్ కృషి సంకల్ప్ అభియాన్‌తో ఆధునిక సాంకేతికత

**చిన్నశంకరంపేట,(నార్సింగి),మే 29,ప్రభాతవార్త:** ఆధునిక సాంకేతికత, కొత్త విత్తన రకాల గురించి రైతులకు అవగాహ కల్పించడానికి విక్షిత్ కృషి సంకల్ప్ అభియాన్ అని వ్యవసాయ శాస్త్రవేత్తలు శ్రీనివాస్, ప్రసన్న హోలజ్జీర్, మండల వ్యవసాయాధికారి అన్నారు. గురువారం నాడు నర్సంపల్లి పెద్ద తండాలో విక్షిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని వ్యవసాయ శాస్త్రవేత్తలు శ్రీనివాస్, డాక్టర్ ప్రసన్నహోలజ్జీర్, మండల వ్యవసాయాధికారి హరిప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుందని, ఈ కార్యక్రమం ద్వారా రైతులతో నేరుగా సంభాషించవచ్చని తెలిపారు. వరి పంటల ఎంపిక, అధిక దిగుబడి ఇచ్చే సన్న రకాలు, దొడ్డు రకమైన బాగ్యనగర్ దాన్-75 తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ రామానాయుడు, ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ కృషి విజ్ఞాన్ కేంద్రం శాస్త్రవేత్త శ్రీనివాస్, నేషనల్ బ్యూరో ఆఫ్ ప్లాంట్ జెనెటిక్ రీసెట్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రన్న హోలజ్జర్, భారతీయ వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ పాపారావు, మండల వ్యవసాయ విస్తరణ అధికారి విజ్ఞంబ్జణ, రైతులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు పాటల సిడి ఆవిష్కరణ

**సంగారెడ్డి మున్సిపాలిటీ మే 29 ప్రభాతవార్త :** మాట తప్పని నైజాం మడమ తిప్పని వ్యక్తి హరీష్‌రావు అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. గురువారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి హరీష్‌రావు జన్మదిన సందర్భంగా రూపొందించిన సిడిని ఆవిష్కరించారు. పాటల సీడీ ఆవిష్కరణకు కృషి చేసిన స్రవంతి అరవింద్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ టీఎస్జీవోస్ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, శివరాజ్ పాటిల్, చింత గోపాల్, మందుల వరలక్ష్మి శ్రీ ఆర్ వెంకటేశ్వర్లు, నర్సింలు, మాజీ కౌన్సిలర్లు, జహీరాబాద్ నియోజకవర్గ వివిధ మండల పార్టీ అధ్యక్షులు నారాయణ ,వెంకటేశం, సంజీవరెడ్డి నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.



సిడిని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్‌రావు

# గడిపెద్దాపూర్‌లో రోడ్డెక్కిన అన్నదాతలు

**అల్లాదుర్గం, మే 29, ప్రభాతవార్త:** నెలరోజులైనా ధాన్యం తూకం వేయకపోవడంతో ఆగ్రహించిన అన్నదాతలు గురువారం గడిపెద్దాపూర్ 161వ జాతీయ రహదారిపై రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గడిపెద్దాపూర్‌లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో వడ్లను కొనుగోలు చేయడంలో బాధ్యులు ఏదో ఒక సాకు చూపుతూ కొనుగోలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం వడ్లను తూకం వేసి నెలరోజులు గడుస్తున్నా రైసు మిల్లులకు తరలించడంలో అధికారులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నతాధికారులు లారీల కొరత లేదంటున్నా మండల అధికారులు మాత్రం లారీల కొరత లేదంటూ రైతులకు ఇబ్బందులకు గురిచేయడం ఏమిటో అర్థం కావడం లేదని రైతులు ఆసహనం వ్యక్తం చేశారు. రైతులు రోడ్డెక్కి ఆందోళనకు దిగడంలో ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోవడంతో అలుగా ప్రయాణించే ప్రయాణీకులు పాట్లు పడాల్సి వచ్చింది. రైతులు రోడ్డెక్కిన విషయం తెలుసుకున్న ఎఎస్ఐ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని రైతులను నచ్చచెప్పి నిరసనను విరమించేలా చేశారు.



గడిపెద్దాపూర్ 161 జాతీయ రహదారిపై నిరసన తెలుపుతున్న రైతులు



శికర్జాన్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

## ప్రజా సంక్షేమానికి అంబేద్కర్ కృషి అభినందనీయం

### -శిఖర్‌ఖాన్‌లో అంబేద్కర్ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే

**నాగల్‌గిద్ద, మే 29, ప్రభాతవార్త:** అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన కృషి అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని శిఖర్‌ఖాన్ గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అంబేద్కర్ సూచించిన మార్గంలో పయనించాలని సూచించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్యం, జిల్లా ఉపాధ్యక్షులు కొఠారి నర్సింలు, సహాయ కార్యదర్శి ఎస్ గణపతి, నాయకులు గుండేరావు పాటిల్, రహీం, రాజు, అంబేద్కర్ యువజన సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

## ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం

**సదాశివపేట, మే 29, ప్రభాతవార్త:** పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులను హైద్రాబాద్‌లోని ఆకాష్ ఇనిస్టూట్ బాధ్యులు ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రాలు, మెడల్లు అందచేశారు. ఈ సందర్భంగా ఐఐటి మెడికల్ జేఈఈ మేయిన్స్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆకాష్ ఇన్సిట్యూట్ అకాడమి డైరెక్టర్ శ్రీనివాస్, సాయి, ప్రకాష్, ప్రొఫెసర్ ప్రతీక్, సమీర్, వివేక్, భవిత కళాశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ బాలరాజు, డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, రాఉ, అధ్యాపకులు రవి, వీరన్న చారి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్డీవోకు ఆహ్వానపత్రిక అందజేత



ఆర్డీవోకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న గురుపీఠం ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్ గౌడ్

**శివ్వంపేట, మే 29 (ప్రభాతవార్త ) :** మండల పరిధిలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీగురుపీఠంలో ప్రతిష్టిస్తున్న దత్తాత్రేయ, సాయిబాబా విగ్రహాల ప్రతిష్ట మహోత్సవానికి రావాలని నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ లకు శ్రీ గురు పీఠం ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రాజం బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**శివ్వంపేట, మే 29 (ప్రభాతవార్త) :** మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన దాసరి వీరేష్ గుడిసె అకాల వర్షాలకు కూలిపోవడంతో గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా తన సొంత నిధులతో 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింత స్వామి, పిల్లుట్ల ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్, నాయకులు పిల్లి కృష్ణ, ముంద్రాతి స్వామి, గుర్రాల గణేష్, సంద్ర సుదర్శన్ , దాసరి పోచయ్య, పిల్లి వెంకటయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులోకి జిలుగు విత్తనాలు

**చిన్నశంకరంపేట,మే 29, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రైతు వేదికలలో జిలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి లక్ష్మీ ప్రవిణ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్సిడిపై పచ్చి రోట్ట ఎరువులు అయిన జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు పట్టాపాస్ బుక్ జిరాక్స్‌లతో గవ్వలపల్లి, చిన్నశంకరంపేట రైతు వేదికలో సంప్రదించాలన్నారు. 30 కేజీల జీలుగ విత్తనాల బస్తా ధర రూ.2138గా ఉందని, ఒక బస్తా రెండున్నర ఎకరాలకు సరిపోతుందని తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## 5 నుంచి ఆంజనేయ విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు

**న్యాల్‌కల్, మే 29, ప్రభాతవార్త:** జూన్ 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు మండల పరిధిలోని మెటల్‌కుంట గ్రామంలో పునర్‌నిర్మించిన ఆలయంలో ఆంజనేయస్వామిస్వామి విగ్రహ పున:ప్రతిష్టాపన, ధ్వజస్తంభ శికర ప్రతిష్టాపన మహోత్సవాలను నేత్ర పర్వంగా నిర్వహించేందుకు ఆలయ కమిటి బాధ్యులు తగు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. జూన్ 5న ఉదయం 6గంటల నుంచి ప్రథమ పూజలందుకునే పార్వతీ తనయుడు గణపతి పూజ, గవు పూజ, ధ్వజారోహణం, అఖండ దీపారాధన, పుణ్యాహవాచనం, మాతృక గౌరిపూజ, రుత్విక్ వర్ణము, మండపదేవత పూజ, అగ్ని ప్రతిష్ట, విగ్రహాల ఊరేగింపు, ధన్యాదివాసం, జలాదివాసం, హవనము, భక్తులకు తీర్థ ప్రసాద వితరణ, 6న ఉదయం శాంతిపారం, అవాహిత దేవత, మండప దేవత పూజ మహాస్తవసము, చతుష్పాది బలి, నత్రోస్మీలనం, గ్రామ దేవతల ప్రతిష్టాపన, నైవేద్యం, హారతి, భక్తులకు తీర్థ ప్రసాద వితరణ, 7న ఉదయం శాంతిపారం, ఆవాహిత దేవత, మంటప దేవత పూజ, దేవత ఉద్వావనం, గర్భ సంస్కారం యంత్ర ప్రతిష్ట, శివ పంచాయతన ప్రతిష్ట, నాగదేవత ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ణ, నవగ్రహా ప్రతిష్ట, సీతల ప్రతిష్ట (బొడ్రాయి), బలి పూర్ణాహుతి, ప్రాణ ప్రతిష్ట, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో నిర్వహించే పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా బర్దిపూర్, బిచకుంద, ధనసిరి, తంగెడపల్లి జంతమయ్య గుట్ట, న్యామతాబాద్, ముంగి ఆదిలక్ష్మి ఆశ్రమం, కొండాపూర్ ఆశ్రమం, దుద్యాల ఆశ్రమం, రాచయ్య స్వామి రాజయోగి ఆశ్రమం, ముక్తాబాయిమాత ఆశ్రమాల పీఠాధిపతులు వైరాగ్యా శిఖా మణి అవదూతగిరి మహారాజ్(అప్పగారు), సోమలింగ శివాచార్య స్వామి, వీరేశ్వర శివాచార్య స్వామి, మహంత్ సిద్దేశ్వర శివాచార్య స్వామి, శివయోగి శివాచార్య స్వామి, మహంత్ విశ్వానందగిరి మహారాజ్, దేవగిరి మహారాజ్, సంగ్రాం మహారాజ్, అంబిక శివయోగిస్వామి, సిద్దయ్యస్వామి, రాచయ్యస్వామి, ముక్తాబాయి మాతలు హాజరువతున్నట్లు పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆలయ కమిటి బాధ్యులు సూచించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

**చిన్నశంకరంపేట,(నార్సింగి),మే 29, ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం అని మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవికుమార్ అన్నారు. గురువారం నాడు నార్సింగి మండల కేంద్రంలో మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవికుమార్,స్థానిక తహశీల్దార్ షేక్ కరీం ఆధ్వర్యంలో ఆశ వర్కర్లకు, ఏ.ఎన్.ఎం లకు వర్షా కాలంలో మలేరియా,డెంగ్యూ,చికున్ గున్యా లాంటి వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున వాటి నివారణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షా కాలం లో సీజనల్ వ్యాధులు చెలరేగే అవకాశాలు ఉన్నందువల్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని,మొట్ట మొదటగా ఇంటి పరిసరాలలో వాన నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. అనంతరం ఇంట్లో,పరిసర ప్రాంతాలలో పాత టైర్లు, కట్టెలు,నీరు నిలువ ఉండే వాటిని తొలగించాలని, లేకపోతే వాటి మీద దోమలు గుడ్లు పెడ తాయని, తద్వారా డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా లాంటి వ్యాధులకు కారణమయ్యే దోమల పునరుత్పత్తి జరిగి రోగాలు ప్రబలు తాయని పేర్కొన్నారు. సాధ్యమైనంత వరకు పరిసరాలలో నీటి నిలువను నివారించాలని అన్నారు. మనకు త్రాగే నీరు సరఫరా చేసే పైపులు ఎక్కడైనా లీకేజులు ఉంటే వర్షం నీటి వల్ల కలుషితం అయ్యే అవకాశాలు ఉన్నాయని,తద్వారా ఇన్ఫెక్షన్లు సోకి వాంతులు,విరేచనాలు అయ్యే అవకాశం ఉందని,అందరూ తప్పనిసరిగా కాచి వడబోసిన నీటినే తాగాలని అన్నారు. మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని,వేడి వేడి ఆహారం తీసుకోవాలని,నిలువ ఉంచిన లేదా బయటి ఆహారం ఎట్టి పరిస్థితుల్లోనూ తినకూడదని సూచించారు. ఈ కాలంలో దోమలు ఎక్కువగా ఉంటాయని సాధ్యమైతే దోమ తెరలను వాడాలని,లేదా దోమలను నివారించడం కోసం దోమల అగర్బత్తులను వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైశాలి,సాయి కుమార్,హెచ్.ఈ.ఓ శ్రీనివాస్, పి.హెచ్.ఎం రేణుక,ఐసిడిసి సూపర్వైజర్ సుజాత,ఆశ వర్కర్లకు,ఏ.ఎన్.ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ

**చిన్నశంకరంపేట, మే 29, ప్రభాతవార్త:** మహత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన పనుల పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు సూచించారు. గురువారం నాడు మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో తగు జాగ్రత్తలు తిసుకోవాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్,ఎపివో రాజ్ కుమార్, ఎంపీవో గిరిజా రాణి ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, టీఎలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్

# డంపింగ్ యార్డ్ విరమించే వరకు పోరాడతాం

**గుమ్మడిదల మే29(ప్రభాతవార్త) :** గుమ్మడిదల మండలం ప్యారానగర్ నల్లవల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వం నిర్మాణం చేపట్టిన డంపింగ్ యార్డ్(ఎంఎస్‌డబ్ల్యూ)కు వ్యతిరేకంగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో గురువారం 114రోజుకు చేరింది. గత ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిన ప్రస్తుత ప్రభుత్వం తక్షణమే అనుమతులను నిలుపుదల చేసి సస్యశ్యామలం, పచ్చని అటవీ ప్రాంతాన్ని ప్రైవేటు సంస్థకు అప్పజెప్పి కాలుష్యం చేయకుండా కాపాడాలని కొద్ది రోజులుగా జరుగుతున్న జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న నల్లవల్లి కొత్తపల్లి గ్రామస్తులు మహిళలు ప్రభుత్వాన్ని వేడుకున్నారు. గుమ్మడిదల మండలం అంటేనే వ్యవసాయంపై ఆధారపడి ఉన్న ప్రాంతం ఈ నిర్మాణంతో వ్యవసాయం పై ఆధారపడి ఉన్న రైతుల బతుకుల నోట్లో చెత్త కొట్టదని వారన్నారు. ఇక్కడి ప్రాంతాల నుంచి హైదరాబాద్ మహానగరానికి అన్ని రకాల పండ్లు కూరగాయలు పూలు పండించి పంపడం జరుగుతుందని గుర్తు చేశారు. ఇక్కడి ప్రాంతం అనేక జీవరాశులకు నిలయం, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని వీలైనంత మట్టుకు ఈ ప్రాంతం నుంచి డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని వేరే ప్రజలు నివాసం లేని ప్రాంతానికి తరలించాలని వేడుకున్నారు.



సమ్మెలో పాల్గొన్న మహిళలు ప్రజలు

ఈ కార్యక్రమంలో కొత్తపల్లి నల్లవల్లి జేఏసీ నాయకులు మహిళలు గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### వ్యవసాయాన్ని కాపాడుకుంటాం

#### మాజీ ఎంపిటిసి కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి

బిఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి 114వ రోజుకుచేరుకున్న రిలే నిరాహార దీక్షను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టిన (ఎంఎస్ డబ్ల్యూ)కు వ్యతిరేకంగా జేఏసీ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొంటున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. త్వరలో ప్రభుత్వం డంపింగ్ యార్డ్ నిర్మాణం ప్రభుత్వం ఉపసంహరించకపోతే భారీఎత్తున సమ్మెలు నిరాహారదీక్షలు కలిసికట్టుగా విన్నుతంగా చేపట్టి రాస్తారోకో, ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా పోరాడతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. మాభూమి మానేల తాత ముత్తాతల నుండి మాకు తెలిసిన వ్యవసాయాన్ని కాపాడుకుంటామని తెలియజేశారు.



రైతులకు జీలుగ విత్తనాలు అందచేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

## జీలుగ విత్తనాలు అందచేసిన ఎమ్మెల్యే

**సిర్గాపూర్, మే 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బొక్కస్‌గావ్‌లోని సొసైటీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ఫర్టిలైజర్ డీలర్లు రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను అందచేయాలన్నారు. కార్యక్రమంలో మనీష్‌పాటిల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాదవరెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, సొసైటీ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ గుండు వెంకట రాములు, జైరాజ్, కృష్ణ, శ్యామ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయం సాధించిన చంద్రశేఖర్‌కు ఘనంగా సన్మానం



ఎన్నికల్లో విజయం సాధించిన ఆంజనేయులను సన్మానిస్తున్న దృశ్యం

**సదాశివపేట, మే 29, ప్రభాతవార్త:** ఎంఆర్‌ఎఫ్ మెదక్ ప్లాంట్ కార్మిక సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన కొత్తగొల్ల చంద్రశేఖర్, యూనియన్ జనరల్ సెక్రటరీ మల్లేశంలను గురువారం పట్టణంలోని ఏఐటీయూసి కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఎన్నికల్లో కేపిఎస్‌కు ఏఐటీయూసి మద్దతు తెలిపిన విషయం పాఠకులకు విధితమే. ఈ సందర్భంగా ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు నీరుడి సాయిలు, ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్‌లు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి చంద్రశేఖర్ పెద్దపీట వేయనున్నట్లు పేర్కొన్నారు. ఎంఆర్‌ఎఫ్ కార్మికుల సంక్షేమానికి కేపిఎస్, ఏఐటీయూసిలు కలిసి పనిచేస్తాయన్నారు. కార్యక్రమంలో ఏఐటీయుసి అసిస్టెంట్ సెక్రటరీ వెంకటరాజ్యం, సదాశివపేట మండల కార్యదర్శి శంకరప్ప, అమీన్‌పూర్ మండల కార్యదర్శి లింగమయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తాజొద్దిన్, షఫీ ఆహ్మద్, ఎంఆర్‌ఎఫ్ నాయకులు నారాయణ ముజీబ్, రాచయ్యస్వామి, ఆణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నల్లపోచమ్మ జాతర ఉత్సవాలు

**మనూర్, మే 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బోరంచ గ్రామంలోని శ్రీనల్లపోచమ్మ ఆలయంలో 7 వారాల జాతర ఉత్సవాల్లో భాగంగా గురువారం 5వ జాతర ఉత్సవాలు నేత్ర పర్వంగా కొనసాగాయి. ఆయా ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి చేరుకుని అర్చకులు శ్రీకాంత్‌స్వామి, సిద్దుస్వామి, నాగయ్య, ప్రవీణ్‌స్వామి వేదమంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అమ్మవారి దర్శనానికి ఇబ్బందులు పడకుండా భక్తులు క్యూలో వెళ్లేలా ఎస్ఐ శంకరయ్య సిబ్బందితో బందోబస్తును నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, రమేష్ రెడ్డి, శేఖర్, భక్తులు పాల్గొన్నారు.

## తుకారం తండాలో విగ్రహాల ప్రతిష్టాపన



సుక్కల్ తీర్థ తుకారం తండాలో విగ్రహాల ప్రతిష్టాపన దృశ్యం

**కంగ్టి, మే 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సుక్కల్ తీర్థ తుకారం తండాలో గురువారం విగ్రహాల ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు నేత్ర పర్వంగా నిర్వహించారు. గ్రామంలోని ఆలయంలో దుర్గ భవాని మాత, సంత్‌సేవాలాల్ మహారాజ, డాక్టర్ రాంరావ్ మహారాజ్ విగ్రహాలను వేద మంత్రాల మధ్య 5 రోజులుగా పురోహితులు వేదమంత్రాలు వల్లిస్తుండగా ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో తండా నాయక్ కారోబారి, తండా భక్తులతోపాటు పరిసర తండావాసులు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు (అన్నదానం) వితరణ చేశారు.

## మాందాపూర్‌లో గంగమ్మ తల్లికి బోనాలు

**అల్లాదుర్గం, మే 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాందాపూర్‌లో గురువారం గంగమ్మ తల్లికి బోనాల ఊరేగింపు కనుల పండువగా కొనసాగాయి. గ్రామంలో బోనాల జాతరను పురస్కరించుకుని అత్తారింటికి వెళ్లిన ఆడపడుచులు తమ పిల్లా పాపలతో గ్రామానికి చేరుకోవడంతో గ్రామంలో ఆడపడుచులు సందడి నెలకొంది. గ్రామంలోని ఇండ్ల నుంచి మహిళలు బోనాలను ఎత్తుకుని గ్రామ కూడలికి చేరుకుని సామూహికంగా పోతురాజుల విన్యాసాలు, డోలు భాజాల చప్పుళ్లు, యువకుల కేరింతల మధ్య గంగమ్మ తల్లికి గోవింద నామస్మరణతో ఆలయం వరకు చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామం సుభిక్షంగా ఉడేలా దీవించాలని భక్తులు అమ్మవారిని వేడుకున్నారు.

## రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు : ఏవో

**సిర్గాపూర్, మే 29, ప్రభాతవార్త:** నాసిరకం విత్తనాలు, ఎరువులను అమ్మి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి హరీకృష్ణ ఫర్టిలైజర్ డీలర్లను హెచ్చరించారు. గురువారం పోలీసులు, వ్యవసాయ అధికారులు సంయుక్తంగా ఫర్టిలైజర్ పెస్టిసైడ్ దుకాణాలను, గోదాములను తనిఖీచేసి రికార్డులు పరిశీలించారు. అధిక ధరలకు ఎరువులు విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యవసాయ అధికారులు ధృవీకరించిన విత్తనాలను రైతులు కొనుగోలు చేసి బిల్లలను పంట చేతికి అందేవరకు అందుబాటులో పెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ మహేశ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎఎస్ఐకు సన్మానం

**కంగ్టి, మే 29, ప్రభాతవార్త:** ఎఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన కేసయ్యను గురువారం భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ అధ్యక్షులు అనుముల తుకారాం, సెక్రటరీ ఉమా సింగ్‌లు మాట్లాడుతూ అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ఉన్నత స్థాయికి ఎదుగుతున్న కేసయ్యను యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో భీమ్ ఆర్మీ మండల అధ్యక్షులు గౌతమ్, ఉపాధ్యక్షులు సాగర్‌సంతోష్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఎఎస్ఐ కేసయ్యను సన్మానిస్తున్న భీమ్ ఆర్మీ బాధ్యులు